

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తుంచుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 141 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 09 - 04 - 2023 ) | పేజీలు : 9


## భావజాలాలు ఎన్ని ఉన్నా మానవత్వాన్ని మరవద్దు



* **మనందరినీ ఒక చోట చేర్చేది భారతీయతే**
* **కలలు కనండి_ _ _.వాటి సాకారానికి కష్టపడండి**
* **సమస్యల నుంచి ఎన్నడూ పారిపోవద్దు**
* **వరంగల్ ఎన్ఐటీ క్యాంపస్‌లో పవన్ కళ్యాణ్**

న్యూస్ ( జనస్వరం ) : వరంగల్ ఎన్ఐటి క్యాంపస్ లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కాలేజి క్యాంపస్‌లో ఎన్ని రాజకీయ భావజాలాలు ఉన్నా మానవత్వాన్ని ఎన్నడూ మరచిపోవద్దు.. దేశంలో ఎన్నో భాషలు, సంప్రదాయాలు ఉన్నా.. భారతీయత మనల్ని అందరినీ ఒక దగ్గరికి చేర్చుతోంది. ఆర్ట్స్, సైన్స్ సబ్జెక్టులను కలిపి చదవండి.. వాటిలో పేర్కొన్న విధంగా కొత్త అంశాల పరిశోధనలను ఎన్నడూ ఆపొద్దు. వివిధ రకాల పుస్తకాలను చదవడం ద్వారా మన మనస్సును ఉత్తేజంతో నింపవచ్చు అని తెలుసుకోండి. అలాగే.. చదువు, తెలివితేటలతో పాటు యువత శారీరకంగా పుష్టిగా ఉండాలి. నేను అసలు ఈ యూనివర్శిటీకి ఆహ్వానించబడటానికి అర్హుడినేనా అని ప్రశ్నించుకొన్నాను.. నేను మీకు ఎటువంటి బోధనలు చేసేందుకు ఇక్కడకు రాలేదు.

నా జీవితంలో జరిగిన కొన్ని అనుభవాలను మీతో షేర్ చేసుకోవాలనుకొన్నాను. ఈ ఎన్.ఐ.టి. సంస్థను పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆరు శతాబ్దాల కింద ప్రారంభించారు. ఈ రోజు మీరు ఏడు రోజుల స్ప్రింగ్ స్ప్రీ ఉత్సవాలను జరుపుకొంటున్నారంటే అ సంస్థ వెనక ఎందరి కృషి ఉందో గమనించండి. మన జీవితాలలో అభివృద్ధి కావాలంటే సైన్స్, టెక్నాలజీ అవసరం చాలా ఉంది. అలాగే కళలు కూడా అంతే అవసరం. ఉదా: నాటు నాటు పాట ఆస్కార్ సాధించిపెట్టిందని గుర్తుంచుకోవాలి. కళలు అనే ప్రక్రియ ప్రజలందరినీ ఒక బాటలోకి తీసుకువస్తుందని గమనించాలి. అలాగే మానవత్వం మనిషి జీవితానికి చాలా ముఖ్యం..నాకు చిన్నతనం నుంచి పుస్తకాలు చదవడం అలవాటు. థౌజండ్ గ్రేట్ లైవ్స్ అనే పుస్తకం నన్ను చాలా ఆకర్షించింది. నేను ఎన్నడూ సమస్యల నుంచి పారిపోలేదు. ఈ రోజు నేను గెలవకపోవచ్చు.. కానీ రేపు తప్పకుండా సాధిస్తాను. మీరు కూడా కలలు కనండి దానివల్ల వచ్చే నష్టం ఏమీ లేదు వాటిని సాధించడానికి కష్టపడండి... మీరు ఏమి సాధించదల్చుకొన్నారో వదిలేయండి.. ప్రతీ అంశాన్ని మీకు అనుకూలంగా మార్చుకోండి. నాకు కూడా 5 ఏళ్ల ప్రణాళిక, 10 ఏళ్ల ప్రణాళిక, 20 ఏళ్ల ప్రణాళికలు ఉన్నాయి. నేను విజయాన్ని సాధించినా... సాధించకపోయినా నా ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోను వదలను. అలాగే ప్రతీ వ్యక్తికి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ చాలా అవసరం. మీరు లీగల్‌గా కరెక్ట్ కావచ్చు... కానీ.. నీతిపరంగా కరెక్ట్ కాకపోవచ్చు. కాబట్టి.. ప్రతీ అంశాన్ని మీరు డిఫరెంట్ కోణాల్లో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

మహాత్మా గాంధీ అనుసరించిన మార్గానే నేనూ అనుసరించాను. కాపీ కొట్టి పరీక్ష పాసయ్యే కంటే.. తప్పు చేయకుండా ఫెయిల్ అవడమే మేలని తెలుసుకోవాలి. జీవితంలో ప్రతీ దానికి షార్ట్‌కట్ పద్ధతులు పాటించకూడదు. నేనిచ్చే సూచన ఏంటంటే... కష్టాలను ధైర్యంగా ఎదుర్కోండి.. షార్ట్‌కట్ పద్దతులను పాటించవద్దు. షార్ట్‌కట్ పద్ధతుల ద్వారా మీకు తక్షణం లాభం చేకూరవచ్చు.. కానీ మిమ్మల్ని మీరు మంచి వ్యక్తిగా మలుచుకోవాలంటే కష్టాలు.. ఇబ్బందులను అధిగమించాల్సిందేనని గుర్తుంచుకోండి. యాపిల్ కంపెనీ తయారు చేసే ఉత్పత్తులను మన భారత దేశంలో కేవలం 5 శాతం మంది ప్రజలే కొనగలుగుతారు.. అదే ప్రపంచ స్థాయిలో ఇది 2-3 శాతం మాత్రమే... కాబట్టి మీ యొక్క వ్యాపార దక్షతను స్టీవ్ జాబ్స్‌లా ఉపయోగించవద్దని కోరుకుంటున్నాను. ఎక్కువ సంఖ్యలో ప్రజలకు ఉపయోగపడేలా మీ ప్రయోగాలు ఉండాలని గుర్తుంచుకోండి. డా. దిలీప్ మహాలానాబిస్ జీవితం గురించి తెలుసుకోండి.. 1971లో బంగ్లాదేశ్ లిబరేషన్ ఆయన ఓఆర్ఎస్ థెరపీని అమలుపరిచి లక్షల మందిని కాపాడారు. ఆయన ఆ ఫార్ములాకు కనీసం పేటెంట్ కూడా తీసుకోకుండా చరిత్రలో నిలిచారు. ఆయన గతేడాది 87 ఏళ్ల వయసులో మరణించారు. అటువంటి ప్రయోగాలు మానవాళికి అవసరం.. కాబట్టి మీరు కూడా కొత్త కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టండి.. కొత్త ప్రయోగాలు మానవ జీవితంలో వ్యత్యాసాలను రూపుమాపుతాయి. మీ జీవితంలో ఉన్న అసలైన హీరోలను గుర్తించండి.. వారు మీ తల్లిదండ్రులు కావచ్చు లేదా... మీ ఎన్.ఐ.టి. అభివృద్ధికి కృషి చేసిన ఏ మహాభావులైనా కావచ్చు.. లేదా నన్ను మీ విద్యాలయానికి ఆహ్వానించిన డీన్లు, ప్రొఫెసర్లు కూడా కావచ్చు. అలాగే.. మహాకవులైన దాశరథి, శ్రీశ్రీ లాంటి వారు మన ప్రజలలో వారి కవితల ద్వారా చైతన్యాన్ని రగిలించారు. సమయంలో కలరా సోకి లక్షల మంది చావుకు దగ్గర పడుతుంటే.. నేను 5-7 సినిమాలు చేసిన తర్వాత న్యూజీలాండ్ వలస పోవాలని అనుకున్నాను. కానీ ఖుషీ సినిమా చేసిన తర్వాత నా నిర్ణయాన్ని మార్చుకొన్నాను. ఎన్నో అవాంతరాలు.. కష్టాలు వస్తాయి.. మన సమాజంలోని వ్యక్తులు మనను ఇబ్బందులకు గురిచేస్తారు. తర్వాత నా వంతు బాధ్యతగా సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇచ్చేయాలని నిర్ణయించుకొన్నాను. నా అభివృద్ధికి నా తల్లిదండ్రులు, ఇంకా ఎందరో నాకు సహకరించారు.


ముస్లింల ద్రోహి ఎమ్మెల్యే ముస్తాఫా 5
జై పవన్ కళ్యాణ్ అన్నందుకు పోలీసుల లాఠీ 6
మా నమ్మకం నువ్వే జగన్ తుగ్లక్ నిదర్శనం 8
జగనన్నే మా దరిద్రం, ప్రజా ప్రతినిధులా లేక పెద్దవాలంటీర్లా? 9


## ‘జగనన్న పాపం పథకం’తో పోలవరం ప్రాజెక్టుకి శాపం - నాదెండ్ల మనోహర్



న్యూస్ ( జనస్వరం ) : పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయని పాపం ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డిదేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెట్టిన తీరుకు జగనన్న పాపం పథకం అని పేరు పెట్టాలన్నారు. నాలుగేళ్లుగా ప్రాజెక్టు పూర్తి చేస్తున్నామని చెప్పి ఇప్పుడు నెపం కేంద్రం మీద వేస్తున్నారని తెలిపారు. రాజకీయ ప్రయోజనాలు మినహా ఈ ముఖ్యమంత్రికి ప్రాజెక్టు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రం నిధులు రీఎంబర్స్ చేస్తామంటే ఎందుకు స్పందించడం లేదో.. 41.5 మీటర్ల ఎత్తుకు ఒప్పుకొని ఎందుకు సంతకాలు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి కేసుల గురించి మాట్లాడుకోబట్టే కేంద్రం మిగతా ( 3 వ పేజీలో )




## ఎడిటోరియల్

# ఓ ప్రజాస్వామ్యమా_ _ _ నీ పయనం ఎటు ???

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంగా వినుతికెక్కిన భారతదేశంలో ప్రజాస్వామ్యమనే మాట పాలకులకు వినరాని మాట అయింది. సమాజంలోని పౌరులంతా స్వేచ్ఛ, సమానత్వాలతో జీవించడానికి అనువైన సంవిధానంగా ప్రజాస్వామ్యాన్ని పరిగణిస్తారు. ఇది కేవలం ఒక భావనే తప్ప ఆచరణలో నిరూపితమైన సత్యం కాదు. అయినప్పటికీ ప్రజాస్వామ్యం గురించి అటు పాలకులు, ఇటు పాలితులు మాట్లాడుతుంటారు. న్యాయమైన, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన ప్రజాస్వామ్యం కల్పించదు. కానీ చట్టపరమైన హామీ ఇస్తుందనే భావనతో ప్రజాస్వామ్యం అభిలషణీయమైన వ్యవస్థగా భావిస్తున్నారు. అందువల్లనే ప్రజాస్వామ్యం గురించి, ప్రజాతంత్ర వ్యవస్థల గురించి నొక్కి చెబుతుంటారు. ప్రజాస్వామ్యం కన్నా అత్యున్నతమైన వ్యవస్థ సోషలిజం (సామ్యవాదం). సామ్యవాదం ఒక సుదూర స్వప్నం, ఆచరణసాధ్యం కాని ఆదర్శం అనే భావన పాతుకుపోయింది. కనుక కనీసం ప్రజాస్వామ్యం ఉంటే చాలని సర్దుకుపోయే ధోరణికి ఆమోదం లభించింది. అయితే ఇది కూడా మంట గలిసే రోజులు దాపురించాయి.

స్వేచ్ఛావాణిజ్యకర్తల సిద్ధాంతం :

తొలుదొలుత స్వేచ్ఛా వాణిజ్యకర్తలే ప్రజాస్వామ్యం గురించి పలికారు. ఎల్లలు లేని వాణిజ్య స్వేచ్ఛను ఆశించిన బూర్జువాల కోరికనే ప్రజాస్వామ్యం. స్వేచ్ఛ, సమానత్వం అనే మాటల వెనుక అంతులేని వాణిజ్య దాహం దాగివుంది. తాము కోరుకునే విశృంఖల వాణిజ్య సరళికి ఆమోదం లభించడం కోసమే సమానత్వం అనే మాటని జోడించారు. సమాజంలో అందరూ స్వేచ్ఛగా మసలుకునే వెసులుబాటు కావాలన్నారు. అందరికీ స్వేచ్ఛ అన్నది అభిలషణీయం. వినసొంపైన పదబంధం. అయితే సంపన్నులకీ, పేదలకీ ఒకేరకమైన స్వేచ్ఛ ఉంటుందా. ఉంటుందని నమ్మబలుకుతారు స్వేచ్ఛా సిద్ధాంతకర్తలు. ఎందుకంటే వారు 'పెట్టుబడి' స్వేచ్ఛా ప్రవాహానికి అనువైన మేధావులు. మరో మాటలో చెప్పాలంటే మార్కెట్ల సానుకూల ఆర్థికవేత్తలు. ఆస్తిహక్కు, సంపాదించే హక్కు, సంపదల్ని పోగు చేసే హక్కు వారికి అసలు సిసలు స్వేచ్ఛలుగా కనిపించాయి. ఆ స్వేచ్ఛకు జనుల ఆమోదం లభించాలన్న వ్యూహమే ప్రజాస్వామ్య సిద్ధాంతానికి మూలం.

స్వేచ్ఛ ఎక్కడ? సమానత్వం జాడేది? :

తన పంటని ఎక్కడయినా అమ్ముకునే స్వేచ్ఛ వంద ఎకరాల భూస్వామికీ, రెండు ఎకరాల సన్నకారు రైతుకూ ఒకేవిధంగా ఉంటుందనే మాట వినటానికి బాగుంటుంది. కానీ తన పల్లె పొలిమేరని దాటి పంటని తరలించే స్తోమత లేని రైతులకు దళారీలే దిక్కవుతారు. సకల వసతులున్న భూస్వామికే తప్ప రైతుకు వాణిజ్యస్వేచ్ఛ ఓ ఎండమావి. అలాగే రాయితీలతో, పలురకాల ఆకర్షణలతో వినియోగదారులని ఆకట్టుకునే మాల్స్ మాంత్రికుల ముందు చిల్లరకొట్లు గిరాకీ లేక చతికిలపడటం తెలిసిందే. చిల్లరకొట్టు యజమానికీ, మాల్స్ పెట్టుబడిదారునికీ ఒకేవిధమైన వాణిజ్యస్వేచ్ఛ ఉండటం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోని సుగుణం అని చెబుతారు. అయితే అంతిమంగా బడా పెట్టుబడిదారుల స్వేచ్ఛ సామాన్యుల స్వాతంత్ర్యాన్ని, ఎంపిక స్వేచ్ఛనీ హరిస్తుంది. వాణిజ్య స్వేచ్ఛ కోసమే ప్రవచించిన ప్రజాస్వామ్యం ఏకస్వామ్యానికి దారితీసి, అది ఆర్థికవ్యవస్థనే కాదు రాజకీయ వ్యవస్థల్నీ గుప్పిట్లో పెట్టుకొని ఆడిస్తున్నది. దరిమిలా ప్రజాస్వామ్యం ఏ రూపం తీసుకున్నదో గత అయిదారేండ్ల పరిణామాలు స్పష్టంగా చెబుతున్నాయి. తెలిసిందే. చిల్లరకొట్టు యజమానికీ, మాల్స్ పెట్టుబడిదారునికీ ఒకేవిధమైన వాణిజ్యస్వేచ్ఛ ఉండటం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోని సుగుణం అని చెబుతారు. అయితే అంతిమంగా బడా పెట్టుబడిదారుల స్వేచ్ఛ సామాన్యుల స్వాతంత్ర్యాన్ని, ఎంపిక స్వేచ్ఛనీ హరిస్తుంది. వాణిజ్య స్వేచ్ఛ కోసమే ప్రవచించిన ప్రజాస్వామ్యం ఏకస్వామ్యానికి దారితీసి, అది ఆర్థికవ్యవస్థనే కాదు రాజకీయ వ్యవస్థల్నీ గుప్పిట్లో పెట్టుకొని ఆడిస్తున్నది. దరిమిలా ప్రజాస్వామ్యం ఏ రూపం తీసుకున్నదో గత అయిదారేండ్ల పరిణామాలు స్పష్టంగా చెబుతున్నాయి.

మౌలిక సూత్రాలకు తిలోదకాలు :

ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అన్నారు అబ్రహం లింకన్. కానీ ప్రజల చేత ఎన్నికయిన ప్రభుత్వాలు చివరకు ప్రజాస్వామ్యాన్ని అనేకరూపాల అపహాస్యం పాల్జేస్తున్నాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయిన కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని 1959లో నెహ్రూ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేయడంతో మొదలయిన దాడి... అక్కడితో ఆగలేదు. ఆర్టికల్ 356 దుర్వినియోగానికి



సంబంధించిన ఉదంతాలు అనేకం. ఫిరాయింపుల చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ బీజేపీ తమది సైతం కాంగ్రెస్ తరహా రాజకీయమని రుజువు చేసుకుంది. గత రెండేండ్లలో కర్నాటక, మధ్యప్రదేశ్‌లలో ఫిరాయింపుల్ని ప్రోత్సహించి, అక్కడి ప్రభుత్వాల్ని పడగొట్టడం తెలిసిందే. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల్ని కూలదోయడం సమంజసం కాదని రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకునే పార్టీ భావించాలి. కానీ ఎక్కడికక్కడ తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని తలపోస్తున్నందున ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాల్ని పడగొట్టేందుకు బిడియపడటం లేదు.

ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికయి...

సర్వసత్తాక భారత రాజ్యాంగం, చట్టం ఇచ్చిన వెసులుబాటుతోనే ఆయా పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. అధికారం చేపట్టాక ప్రజాస్వామ్య సూత్రాల్ని విస్మరిస్తున్నాయి. ప్రజాతంత్ర పద్ధతుల్లో నడుచుకోవాల్సిన వ్యవస్థలపై దాడి చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీలే గాక అనేక ప్రాంతీయ పార్టీలు ఇదే ధోరణితో వ్యవహరించడం గమనార్హం. మెజారిటీ సీట్లతో అధికారంలోకి వచ్చాక సకల సంస్థలనూ గుప్పిట్లో పెట్టుకుంటారు. తమ మాటకు తిరుగుండరాదన్న ధోరణితో వ్యవహరించడం రివాజయింది. ప్రత్యామ్నాయ ఆలోచనలకు తావుండరాదన్న ధోరణి ప్రజాస్వామ్యానికి విఘాతం. చరిత్రని సైతం వక్రీకరించడాన్ని ఇందులో భాగంగా చూడాలి. ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సామాజిక వ్యవస్థని మధ్యయుగాల కాలానికి నడిపించే ఈ కుతంత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నియిన ప్రభుత్వం చేపట్టడమే విరోధాభాస. ధోరణితో వ్యవహరించడం రివాజయింది. ప్రత్యామ్నాయ ఆలోచనలకు తావుండరాదన్న ధోరణి ప్రజాస్వామ్యానికి విఘాతం. చరిత్రని సైతం వక్రీకరించడాన్ని ఇందులో భాగంగా చూడాలి. ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సామాజిక వ్యవస్థని మధ్యయుగాల కాలానికి నడిపించే ఈ కుతంత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నియిన ప్రభుత్వం చేపట్టడమే విరోధాభాస.

ఏకపక్ష ధోరణి :

మన దేశంలో ప్రభువులు పోయినా ప్రభుస్వామ్యం పోలేదు. ప్రజాతంత్ర వ్యవస్థలో ప్రజల తరఫున అధికారం చేపట్టిన వారు ప్రజలకు బద్ధులయి ఉండాలి. అందుకు విరుద్ధంగా అపరిమితమైన అధికారం చెలాయిస్తూ తాము తలచిందే జరగాలన్నట్టుగా రాజుల్లా వ్యవహరిస్తున్నారు. రాజరికంలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలతో ప్రజల్ని నానాయాతనలు పెడుతున్నారు. బద్ధులయి ఉండాలి. అందుకు విరుద్ధంగా అపరిమితమైన అధికారం చెలాయిస్తూ తాము తలచిందే జరగాలన్నట్టుగా రాజుల్లా వ్యవహరిస్తున్నారు. రాజరికంలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలతో ప్రజల్ని నానాయాతనలు పెడుతున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఏమాత్రం గౌరవం లేని పాలకపార్టీల వ్యవహారసరళితో చదువుకున్నవారు విసిగెత్తిపోయారు. రాజకీయ వ్యవస్థ మీద విశ్వసనీయత కోల్పోయిన నేపథ్యంలో ఓటింగ్ శాతం తగ్గిపోతున్నది. అయితే కడుపు కాలినవారు, సమస్యలతో అల్లాడేవారు ప్రభుత్వాల్ని నిలదీస్తారు. తమ బతుకులతో చెలగాటమాడే పార్టీల, ప్రభుత్వాల దుర్మార్గాలపై గళం విప్పుతారు.

ఏది ప్రత్యామ్నాయం? :

ప్రభుత్వాలు రాన్రాను నిరంకుశంగా వ్యవహరించడం ఒక్కరోజులో జరిగిన పరిణామం కాదు. అభివృద్ధి పేరుతో ఉదారవాద ఆర్థిక విధానాల్ని ఆమోదించడం, విశృంఖల వాణిజ్యానికి కార్పోరేట్లకు ద్వారాలు తెరవడం, ఫలితంగా క్రమేణా ప్రజాస్వామ్యం హరించుకుపోయింది. గ్లోబలైజేషన్ ప్రకంపనలు ఎంతటి విషపూరిత ఫలితాలనిస్తాయో, ప్రజల గొంతుకల్ని ఉత్తరించే దారుణాలకు ఒడిగడతాయో మొదటి నుంచీ ఈ దేశంలో కమ్యూనిస్టులు హెచ్చరిస్తున్నారు. తమ స్వరాలకు, గళాలకు చోటు నివ్వని మీడియాని పట్టించుకోకుండా ప్రజల్ని చైతన్యపరిచే కర్తవ్యంలో నిమగ్నమై ఉన్నారు. కానీ ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులకు బలం చాలదంటూ, వారిని ఆమోదించే ప్రజల్ని సైతం వారికి దూరం చేసే ధూర్తత్వం చెలామణీ అవుతున్నది. ప్రజల కోసం రాస్తున్నామని చెప్పే కవులు, గాయకులు సైతం ఈ అబద్ధాల వ్యూహాల్లో చిక్కుపడి పాలకవర్గాలతో గొంతు కలపడం మన కాలపు విషాదం. అయినప్పటికీ కాలం నిశ్చలంగా ఉండిపోదు. తమ ఓట్లతో అధికారంలోకి వచ్చి తమ బతుకుల్ని బలిపెట్టే ప్రజాస్వామ్య హంతక ధోరణుల్ని ప్రజలు క్షమించరు. దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ గళమెత్తి వీధుల్లోకి వచ్చే సమూహాలు ఈ విషయాన్నే చెబుతున్నాయి. నామమాత్రమైన ప్రజాస్వామ్యాన్ని సైతం కబళించే పాలకుల క్రౌర్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ ప్రశ్నలకి వెన్నుదన్నుగా నిలిచి ప్రత్యామ్నాయంగా నిలబడే వీరుల కోసం కాలం కలగంటున్నది. ఆ కలని నెరవేర్చే వీరులు ప్రజల్లోంచే వస్తారు. ప్రజలే చరిత్ర నిర్మాతలనే సత్యాన్ని రుజువు చేస్తారు. ఈ రుజువర్తనకు మార్గం సుగమం చేయడం, నిజమైన ప్రజాస్వామ్య ప్రేమికుల, ప్రజాపక్షం నిలిచే వ్యక్తుల, సంఘాల కర్తవ్యం. పాలకవర్గాలతో గొంతు కలపడం మన కాలపు విషాదం. అయినప్పటికీ కాలం నిశ్చలంగా ఉండిపోదు. తమ ఓట్లతో అధికారంలోకి వచ్చి తమ బతుకుల్ని బలిపెట్టే ప్రజాస్వామ్య హంతక ధోరణుల్ని ప్రజలు క్షమించరు. దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ గళమెత్తి వీధుల్లోకి వచ్చే సమూహాలు ఈ విషయాన్నే చెబుతున్నాయి. నామమాత్రమైన ప్రజాస్వామ్యాన్ని సైతం కబళించే పాలకుల క్రౌర్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ ప్రశ్నలకి వెన్నుదన్నుగా నిలిచి ప్రత్యామ్నాయంగా నిలబడే వీరుల కోసం కాలం కలగంటున్నది. ఆ కలని నెరవేర్చే వీరులు ప్రజల్లోంచే వస్తారు. ప్రజలే చరిత్ర నిర్మాతలనే సత్యాన్ని రుజువు చేస్తారు. ఈ రుజువర్తనకు మార్గం సుగమం చేయడం, నిజమైన ప్రజాస్వామ్య ప్రేమికుల, ప్రజాపక్షం నిలిచే వ్యక్తుల, సంఘాల కర్తవ్యం.

అవినీతి ఆకాశానికి తాకింది పారదర్శకత పాతాళానికి చేరింది :

సంస్థ సర్వే కోసం ఏసియాలోని 17 దేశాల్లో 20,000 మంది ప్రజల అభిప్రాయాలు తీసుకున్నామని వివరించింది. ఇండియాలో లంచగొండితనం ఓ పెద్ద సమస్య అని, ప్రతి నలుగురిలో ముగ్గురు (75శాతం) నమ్ముతున్నారనీ, ప్రతి ఐదుగురిలో ఒకరు (22శాతం) లంచం ఇచ్చి ప్రభుత్వ సంబంధ పనులు చేయించుకుంటున్నారనీ సర్వేలో తేలింది. అవినీతిలో ఇండియా 39శాతం, తరువాత 37శాతంతో కాంబోడియా, 30శాతంతో ఇండొనేషియా ఉన్నాయి. అతి తక్కువ లంచగొండితనం ఉన్న దేశాల్లో 2శాతంతో జపాన్, 10శాతంతో దక్షిణ కొరియా, 12 శాతంతో నేపాల్ ఉన్నాయి. అవినీతి అధికారులను పట్టుకొని, దర్యాప్తు చేసి వెంటనే శిక్ష పడేలా కఠిన చర్యలు, నియమ నిబంధనలు చేపడితే లంచగొండితనం తగ్గుతుందని సూచిస్తున్నారు. సంస్థ సర్వే ప్రకారం కరెప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ జాబితాలో 180దేశాల్లో భారత్ 80వ స్థానంలో ఉన్నదని తేలింది. ఇండియాలో అవినీతి చెదలును అదుపు చేయడానికి ప్రతి ఒక్క బాధ్యతగల భారతీయుడు సహకరించాలని, అవినీతిపరులను సత్వరమే కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛంధ సేవా కేంద్రాలుగా రూపాంతరం చెంది సామాన్యుల పక్షపాతిగా మారాలని ఆశిద్దాం. లంచగొండితనమనే భూతాన్ని పొలిమేరలు దాటేదాకా తరిమేద్దాం.

అధికారాన్ని నిలబెట్టుకోడానికి చాలా దేశాలలో రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే విధానాలను అనుసరిస్తున్నారని ప్రొఫెసర్ టామ్ గిన్స్‌బర్గ్ చెప్పారు. రాజ్యాంగ సవరణలు చేయడం, ప్రభుత్వంలోని ఇతర విభాగాలలో జోక్యం చేసుకోవడం, బ్యూరోక్రసీని తన నియంత్రణలో పెట్టుకోవడం, పత్రికా స్వేచ్ఛకు అంతరాయం కలిగించడం, ఎన్నికలను ప్రభావితం చేయడంవంటివి వీటిలో కొన్ని.

ఓ ఓటరా... ప్రజాస్వామ్యంలో నీకున్న హక్కుని వినియోగించుకో. పోరాడు. అవసరం అయితే తిరగబడు. మౌనంగా మాత్రం ఉండకు...

చంద్రశేఖర్
ట్విట్టర్ ఐడి : @chandrasekarJSP

## మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి కేసుల గురించి మాట్లాడుకోబట్టే కేంద్రం మీ విన్నపాలు ఖాతరు చేయడం లేదన్నారు. త్వరలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోలవరంలో పర్యటించి క్షేత్ర స్థాయిలో సాగుతున్న పునరావాసం, నిర్మాణం పనుల గురించి అధ్యయనం చేయనున్నట్టు తెలిపారు. మరింత స్పష్టంగా అక్కడ జరుగుతున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం.. ప్రయోజనాల కోసం వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం అంతా కలసి ముందుకు వెళ్తామని తెలిపారు. పార్టీ బలోపేతం దిశగా జిల్లాల వారీగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు.జగనన్న పాపం పథకం పోలవరం ప్రాజెక్టు పాలిట శాపంగా మారిందని వ్యాఖ్యానించారు.

మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ.. "శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఢిల్లీ పర్యటనలో అనేక మంది జాతీయ స్థాయి నాయకులతో చర్చలు జరిపారు. చర్చల్లో భాగంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎలాంటి రాజకీయ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా ఎలా ముందుకు వెళ్లాలి. వైసీపీ పాలనలో ప్రజల ఇబ్బందులు. పోలవరం ప్రాజెక్టు.. వైసీపీ దాష్టికాలు.. వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్న అంశాలపై కూలంకషంగా చర్చించాం. ముఖ్యంగా కేంద్ర మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షేకావత్ తో సమావేశంలో పోలవరం గురించి పంచుకున్న అంశాలు ఆశ్చర్యాన్ని కలిగించాయి.

**పోలవరంపై చిత్తశుద్ధి లేదు :**

ఏడాదికి రెండుసార్లు పోలవరం పర్యటించి ముఖ్యమంత్రి చేసే ప్రకటనలు ఇతర పార్టీల మీద బురద చల్లేందుకు మినహా.. నిజాయితీగా పోలవరం పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి లేదని అర్థం అయ్యింది. మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో చేసిన ప్రకటన పోలవరం పూర్తి చేయాలన్న సంకల్పం ఈ ముఖ్యమంత్రికి లేదని అర్థం అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు ఏ విధంగా విస్మరించిందో కేంద్ర మంత్రి చెబితే అర్థం అయ్యింది. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రజల్ని మోసం చేయడానికి వినియోగించుకుంటున్నారు. రివర్స్ టెండరింగ్ అన్నారు. కాంట్రాక్టర్ ని మార్చారు. రూ.800 కోట్లు ఆదా చేశామని ప్రగల్భాలు పలికారు. 2019లో చేసిన ప్రకటనలో 2021 జూన్ కి ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. 2020 డిసెంబర్ లో చేసిన ప్రకటనలో 2022 ఖరీఫ్ కి సాగునీరు ఇస్తామన్నారు. ఇదే ముఖ్యమంత్రి హెలీకాప్టర్లో వెళ్లి ప్రాజెక్టు అద్భుతంగా పూర్తయిపోతోందని మభ్యపెట్టేందుకు దుర్మార్గమైన ప్రయత్నం చేశారు. చివరికి 2022 సెప్టెంబర్ లో శాసనసభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదు. పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయడం లేదు అని ప్రకటించారు. మంత్రులు మారారు.. ఛాలెంజులు చేశారు.. తొడలు కొట్టారు.. ఎక్కడా చిత్తశుద్ధి లేదు.

**జగన్ రెడ్డి పాపాలు చెప్పేందుకు ప్రత్యేక పథకం పెట్టాలి :**

మొన్న మార్చి 23న శాసనసభలో స్వయంగా ముఖ్యమంత్రి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ప్రస్తుతానికి 41.5 మీటర్లకు ప్రాజెక్టు పూర్తి చేయడానికి సిద్ధమవుతున్నామని ప్రకటించారు. తర్వాత 47.7 మీటర్లు పూర్తి చేస్తామని చెబుతున్నారు. కేంద్రం వద్ద 41.5 మీటర్లకు ఒప్పుకుని సంతకాలు చేశారా లేదా? ప్రజల్ని ఎందుకు మోసం చేస్తున్నారు? ఎందుకు మభ్యపెడుతున్నారు. నాలుగేళ్లుగా ఢిల్లీ వెళ్లి సీఎం ఏం సాధించారు. నాలుగేళ్లుగా మెమోరాండంలో డేట్లు మార్చి ఇచ్చిందే ఇచ్చి సమయం వృధా చేస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే సవరించిన అంచనాలకు ఆమోదం చేయించుకోవచ్చుగా. కేంద్ర నీటి సంఘం మీ పనితీరుని ఆక్షేపించిన మాట వాస్తవం కాదా? మూడు రాష్ట్రాల అధికారుల్ని పిలిపించి ఇప్పుడు బ్యాక్ వాటర్ సర్వే ఎందుకు చేయిస్తోంది? మీరు మార్చిన లెక్కల వల్ల కాదా? కేంద్రం రీ ఎంబర్స్ మెంట్ కింద రూ. 2600 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవం కాదా? గతంలో ఇచ్చిన నిధులు ఇతర పథకాలకు మళ్లించేసుకున్నారు. ఇసుక తోడేసి అమ్ముకుంటున్నారు, డయాఫ్రం వాల్ డ్యామేజీకి రూ.1200 కోట్లు కావాలంటున్నారు. రీ ఎంబర్స్ చేస్తామంటే ఎందుకు ముందుకు వెళ్లడం లేదు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో తెలిసిన అంశాలు బాధించాయి. దుష్ప్రచారం కోసం.. రాజకీయ లబ్ధి కోసం.. ఒకరి మీద ఒకరు బురద జల్లుకోవడం కోసం మినహా ఈ ప్రభుత్వం రైతాంగం గురించి, రాష్ట్ర ప్రజల గురించి మాట్లాడే పరిస్థితి లేదు. ఢిల్లీ వెళ్లినప్పుడల్లా మీ కేసుల గురించి మాట్లాడుకుంటున్నారు కాబట్టే మీరిచ్చే విన్నపాలు కేంద్రం ఖాతరు చేయలేని పరిస్థితి. పోలవరం నిధులు ఇతర పథకాలకు మళ్లిస్తున్నారు కాబట్టి కేంద్రం మిమ్మల్ని నమ్మడం లేదు. కేంద్రం రీఎంబర్స్ చేస్తామని అంటే మీరు ఎందుకు నిలబెట్టుకోలేకపోయారు? ఈ పాపం శ్రీ జగన్ రెడ్డిది కాదా? శ్రీ జగన్ రెడ్డి పాపాలు చెప్పేందుకు ఒక ప్రత్యేక పథకం పెడితే అందులో పోలవరాన్ని చేర్చాలి. నాలుగేళ్ల నుంచి ప్రకృతి సహకరించలేదు. ప్రజలు ఎన్నో కష్టాలకు గురవుతున్నారు. ప్రజలు పోలవరం పోయి చూసి రాలేరు కదా అని మీరు చూపిన ఫోటోలు చూసి ప్రాజెక్టు పూర్తవుతుందన్న నమ్మకంతో ఉన్నారు.

**వైసీపీ అసమర్థ పాలన వల్లే ఈ దుస్థితి :**

పునరావాసం వ్యవహారంలో కేంద్రం ఇచ్చేది చాలదు. రాష్ట్రం మరికొంత కలిసి రూ.10 లక్షలు ఇస్తామన్నారు. నాలుగేళ్లలో మూడు శాతం పనులు మాత్రమే పూర్తి చేశారు. ఢిల్లీ వెళ్లినప్పుడల్లా పోలవరం కోసమే అని చెబుతారు. మెమోరాండంలు మార్చడం మినహా ఏమీ చేయలేదు.. కేంద్రం 20 వేల కోట్లు సాయం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రభుత్వంలో నిజాయితీ లేదు. పోలవరం వ్యవహారంలో జనసేన ఎప్పుడూ రాజకీయ విమర్శలు చేయలేదు. పూర్తి చేయమని మాత్రమే అడుగుతున్నాం. ప్రాజెక్టుని అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన జనసేనకు లేదు. కేంద్ర మంత్రి సమావేశం తర్వాత రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రమే ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరాము. పోలవరం వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది చాలా పెద్ద మోసం. కాంట్రాక్టర్లను మార్చి.. డేట్లు మార్చి నీరిచ్చేస్తామని ప్రకటనలు చేసి మోసం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వంపై కేంద్రానికి పూర్తిగా నమ్మకం పోయింది. అసమర్థ పాలన వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. పోలవరంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యటించి స్వయంగా సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. నెల రోజుల్లోపే శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోలవరంలో పర్యటించి పునరావాసం, నిర్మాణం పనులపై అధ్యయనం చేస్తారు. మరింత స్పష్టంగా అన్ని విషయాలు ప్రజలకు తెలియచేస్తారు.

**సుదీర్ఘ చర్చలు :**

ఢిల్లీ పర్యటనలో రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు వచ్చే విధంగా వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న ప్రయత్నాన్ని గమనిస్తూనే ఉన్నారు. ఈ అంశం మీద కేంద్ర పెద్దలతో సుదీర్ఘంగా చర్చించాం. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ వైపు అంతా అడుగులు వేస్తారన్న నమ్మకం కలిగింది. రాబోయే రోజుల్లో సంస్థాగతంగా జనసేన బలోపేతం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. అధ్యక్షుల వారి అదేశాల మేరకు జిల్లాల వారీగా కార్యక్రమాలు చేయబోతున్నాం. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తాం. ఈ ప్రభుత్వంలో మార్పు కోసం పనిచేస్తామ"న్నారు.

## నాలోస్వరం

## ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ పర్వం

ఒక రాష్ట్ర పురోగతిని, అభివృద్ధిని అంచనా వేసే విషయాల్లో ముఖ్యమైనవి పేదరికం, యువత మొదలైనవి. అత్యధిక సంఖ్యలో యువత ఉన్న రాష్ట్రాల్లో వారి ఆర్థిక పురోగతి మీద ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరోక్షంగా ఆధార పడి ఉంటుంది. కానీ దీనికి నిరుద్యోగం పెద్ద అడ్డంకి. నిరుద్యోగం అనేది నైపుణ్యం మరియు ప్రతిభావంతులైన వ్యక్తులు ఉద్యోగం చేయాలనుకున్నా అవకాశాలు లేని పరిస్థితి. కానీ అనేక కారణాల వల్ల సరైన ఉద్యోగం దొరకడం లేదు. నిరుద్యోగం అంటే ఏమిటో ఇప్పుడు మనకు తెలుసు కానీ నిరుద్యోగం అంటే వ్యక్తికి ఉద్యోగం లేదని మాత్రమే కాదు, నిరుద్యోగం వారి నైపుణ్యానికి సరిపడ హోదాలో కాకుండా తక్కువ హోదాలో పని చేసే వాళ్లని కూడా నిరుద్యోగులుగానే చూడాలి. వివిధ రకాల నిరుద్యోగులలో శాశ్వత ఉద్యోగం లేకపోవడం, కాలానుగుణ నిరుద్యోగం, సాంకేతిక నిరుద్యోగం, నిర్మాణాత్మక నిరుద్యోగం లాంటివి ఉన్నాయి. అంతేకాకుండా, కొన్ని ఇతర నిరుద్యోగాలు: దీర్ఘకాలిక నిరుద్యోగం మరియు సాధారణ నిరుద్యోగం అన్నింటికంటే మించి, అభివృద్ధిలో వెనకబడిన రాష్ట్రాల్లో ఎక్కువ మంది నిరుద్యోగులుగా ఉండటానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో కొన్ని జనాభా పెరుగుదల, కుంటుపడిన ఆర్థికాభివృద్ధి, కాలానుగుణ వృత్తి, కుటీర పరిశ్రమల పతనం. పలు రాష్ట్రాల్లో నిరుద్యోగానికి ఇవి ప్రధాన కారణాలు. దానికి తోడు ప్రభుత్వం దీనిని కఠినంగా పరిగణించి శాశ్వత పరిష్కారం వెతకకుండా, దీనిని కూడా ఒక ఎన్నికల పరికరంలానే భావించడం. ఇవన్నీ ఇలాగే కొనసాగితే నిరుద్యోగం ప్రధాన సమస్యగా మారుతుంది. ఇది కాకుండా, పేదరికం పెరుగుదల, నేరాల సంఖ్య పెరుగుదల, శ్రమ దోపిడీ, రాజకీయ అస్థిరత, మానసిక ఆరోగ్యం మరియు నైపుణ్యాల నష్టం వంటి ఆర్థిక వ్యవస్థలో కొన్ని విషయాలు నిరుద్యోగానికి ఆజ్యం పోస్తాయి.

ఇక మన రాష్ట్ర పరిస్థితికి వస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ రెండేళ్ల నుంచి చర్చనీయాంశంగానే ఉంది. పరిస్థితి తాజాగా అదుపు తప్పిపోయిందన్న అభిప్రాయం ఆర్థిక శాఖ అధికారుల్లోనూ బలంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లోనే బడ్జెట్ అంచనాలకు మించి ఆర్థిక లోటు ఏకంగా 662 శాతం అధికంగా నమోదైంది. అది అసాధారణం. ఇలాంటి పరిస్థితిల్లో వ్యవస్థ కుప్పకూలడం మినహా ఎలాంటి పరిస్థితుల్లోనూ మళ్లీ నిలబెట్టే అవకాశం ఉండదని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలా ఉంటే, మూలిగే నక్క మీద తాటికాయ పడినట్టు రాష్ట ప్రభుత్వ ఏక పక్ష ధోరణి నిర్ణయాలతో రాష్ట్రానికి ఏ పరిశ్రమలు రావడానికి మొగ్గు చూపట్లేదు.75% లోకల్ యువతకు ఉద్యోగం లాంటి నిర్ణయాలు మంచివే అయినా పరిశ్రమలు వాటిని స్వీకరించే పరిస్థితులు లేవు. పరిశ్రమలు రాకపోగా, ఏటా 6 వేల పోలీసు ఉద్యోగాలు, పాతిక వేల టీచర్ పోస్టులు ఇస్తాను అంటూ పాద యాత్రలో చెప్పిన ముఖ్యమంత్రి దాని ఊసే ఎత్తడంలేదు.. మెగా డి.ఎస్సీ లేదు, పోలీసు ఉద్యోగాల భర్తీ లేదు. గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫికేషన్లు రావడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం "పండగకి కొత్త అల్లుడు" అన్న చందంలో భారీగా ప్రచారంలో చేసుకుని ఇచ్చిన ఉద్యోగాలు ఇప్పుడు అందరూ మెల్లగా విరమణ చేస్తున్నారు. గత ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్ర నిరుద్యోగం 20% గా నమోదు కాగా, ఈ సచివాలయాలు లాంటి ఉద్యోగాలతో వాటిని ఉద్యోగం అని చెప్పి దాన్ని 3% కి తీసుకొచ్చారు. కానీ అదే ముఖ్యమంత్రి జీతాలు పెంచమంటే ఇవి ఉద్యోగాలు కాదు సేవ, మీకిచ్చేది జీతం కాదు – సేవాభృతి అనడం అతిశయోక్తి. దీని ప్రకారం మన రాష్ట్ర నిరుద్యోగ రేటు ఇంకా ఆ 20% అనే చెప్పొచ్చు. పరిపాలనలోకి వచ్చిన రెండేళ్ల తరవాత 10 వేల ఉద్యోగాలతో క్యాలెండర్ వేశారు. అవి ఇప్పటికీ భర్తీ కాలేదు. నిరాశ నిస్పృహలతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చేందుకు హామీలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని నెరవేర్చడం మరచిపోయారు. తమకు ఉద్యోగాలు ఏవి అంటూ కలెక్టరేట్ల దగ్గరకు వెళ్ళి యువత అడిగితే లాఠీ ఛార్జీలు చేయించి అరెస్టులు చేయిస్తున్నారు.

## చీరాల నియోజకవర్గంలో డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమం

ప్రకాశం ( జనస్వరం ) : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా జనసేన యువత ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తి తో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ గారి ఆదర్శాలను కొనసాగిస్తూ 120 వారాలు గా 9th ఫేజ్ KPHB హైదరాబాద్ లో కొనసాగుతున్న డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నకు కొనసాగింపుగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే మొట్టమొదటి సారిగా చీరాల నియోజకవర్గంలోనీ ప్రతీ శనివారం ఏర్పాటు చెయ్యాలి అనే ఉద్దేశంతో మొదటి వారం జనసేన పార్టీ దేశాయిపేట కార్యాలయం నందు మామిడాల సాయి మణి ప్రదీప్, మామిడాల ఫణీంద్ర, నీరకట్టు అఖిల తేజ, శంకర్ శెట్టి శంకర్ మరియు చీరాల నియోజకవర్గ పవనన్న యువత సహకారంతో ఏర్పాటు చేసిన "డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాన్ని" కుందనా టెక్నాలజీస్ డైరెక్టర్ స్వర్ణపురి మహేష్ గారు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపధ్యక్షులు చిట్టెం ప్రసాద్ గారు కలసి ప్రారంభించడం జరిగింది.



## నెల్లిమర్ల నియోజకవర్గంలోని లోకం మాధవి గారి ఆధ్వర్యంలో అట్టహాసంగా సాగిన ఎంసెట్ రిజిస్ట్రేషన్స్ ప్రక్రియ

**నెల్లిమర్ల ( జనస్వరం )** : యువభరోసా కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గ యువతను ప్రోత్సహిస్తూ ఇంటర్మీడియట్ పూర్తయిన పేద విద్యార్థిని, విద్యార్థులకు అండగా జనసేన పార్టీ తరపున నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి గారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ప్రవేశ రుసుము మరియు శిక్షణా కార్యక్రమం ఇవ్వదలచుకున్నారు. అందులో భాగంగా ఆదివారం నాడు నెల్లిమర్ల నియోజకవర్గంలోని 4 మండలాల్లో ఎంసెట్ రిజిస్ట్రేషన్స్ ప్రక్రియ ప్రారంభించారు. ప్రతి మండలంలో ఒక స్టాల్ ని పెట్టి ఆ మండలం కి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు ఎంసెట్ రిజిస్ట్రేషన్ తో పాటు ప్రవేశ రుసుము చెల్లించారు. ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గం నలుమూలల నుండి అశేష స్పందన లభించింది. నియోజకవర్గానికి చెందిన ఎంతోమంది పేద విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. లోకం మాధవి గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ చేసి ఆపేస్తున్నారని, దీనికి ముఖ్య కారణం వారికి అవగాహన కల్పించేవారు లేకపోవడమే అని, మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఊరిలో ప్రజా సమస్యలుతెలుసుకుంటున్నప్పుడు సాధారణంగా వినిపిస్తున్న సమస్య తమ పిల్లలు 10 లేదా ఇంటర్మీడియట్ తో చదువుని ఆపేసుకొని ఇంటి దగ్గరే ఖాళీగా ఉంటున్నారని అన్నారు. కొంతమంది పిల్లలు ఇంజనీరింగ్ చేయాలని నిశ్చయించుకున్న వారికి దిశా నిర్దేశం



చేసే వారు లేరని పలువురు తల్లిదండ్రులు తన దగ్గర వాపోయారని మాధవి గారు తెలిపారు. దీనిని అధిగమించి ఎంతోమంది విద్యార్థులను ఇంజనీరింగ్ వైపు నడిపిద్దాం అనే భాగంలోనే యువ భరోసా అనే కార్యక్రమం తాము మొదలుపెట్టినట్టు లోకం మాధవి గారు తెలిపారు, అందులో భాగంగానే పేద విద్యార్థిని విద్యార్థులకు EAMCET ప్రవేశ రుసుము మరియు కోచింగ్ ఉచితంగా ఇవ్వదలుచుకున్నామని దీనివలన వారు ఇంజనీరింగ్ చేసి వారి బంగారు భవిష్యత్తుకి నాంది పలుకుతారని ఆశిస్తున్నామని లోకం మాధవి గారు తెలియజేశారు. నియోజకవర్గంలో వందల సంఖ్యలో ఈ EAMCET రిజిస్ట్రేషన్స్ నమోదు అవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు.

## భరోసా కోసం నేతన్న 36 గంటల దీక్షలో పాల్గొన్న చిలకం మధుసూదన రెడ్డి



**ధర్మవరం ( జనస్వరం )** : చేనేతను రక్షించుకోవడానికి చేనేత కార్మికుల్ని కాపాడడానికి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం వారు ధర్మవరం M.R.O కార్యాలయం దగ్గర చేపట్టిన "భరోసా కోసం నేతన్న 36 గంటల దీక్షలో" పాల్గొని వారికి సంఘీభావం తెలియజేసి సభను ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ప్రసంగిస్తు ధర్మవరంలో చేనేతకు ఈరోజు ఈ పరిస్థితి రావడానికి గల కారణం చేనేత వ్యవస్థ గురించి అవగాహన లేని వాళ్ళని ఎమ్మెల్యే చేసుకున్నందువల్లని వచ్చే ఎన్నికల్లో ఇలాంటి తప్పు చేయకండంటు జనసేన పార్టీ తప్పకుండా చేనేత కార్మికులకు, ధర్మవరంకు అండగా ఉంటుందని చేనేత వ్యవస్థ గురించి అవగాహన లేని వారికి దయచేసి ఓటు వేయకండంటు పేర్కొన్నారు.

## గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన 50 మంది యువకులు

**నెల్లూరు ( జనస్వరం )** : బుచ్చి రెడ్డి పాలెం, కోవూరు నియోజకర్గంలోజనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యం లో జనసేన పార్టీలో చేరిన 50 మంది యువకులు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీకి మంచి ఆదరణ ఉంది, రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే నాయకుడు పవన్ కళ్యాణ్ గారు ఒక్కరే అని అందరూ నమ్ముతున్నారు. కార్యకర్తలంతా కూడా క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరించాలి రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ గారు నిర్ణయం ఏదైనా కూడా దానికి కట్టుబడి జనసేన పార్టీని మీరందరూ గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై మండల అధ్యక్షుడు సాయంతో పోరాడాలి,బాధితులకు న్యాయం కల్పించే క్రమంలో జిల్లా యంత్రాంగం, లీగల్ కమిటీ తోడుగా ఉంటారు. గత ఎన్నికల్లో కూడా స్వచ్ఛందంగా బుచ్చిరెడ్డిపాలెం నుంచి జనసేన పార్టీకి మద్దతు లభించింది. జనసేన కార్యకర్తలు నాయకులంతా కూడా జనసేన పార్టీ మీద ఉన్న అభిమానాన్ని,ఓటు బూతులు దాకా తీసుకెళ్లి ఓటు వేయించేటట్లు కృషి చేయాలి. గడిచిన 4 నెలల్లో వైసీపీ సాధించిన అభివృద్ధి శూన్యం. ఇసుక దందా ఎక్కువైపోయింది, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో వైసిపి నాయకులు కోట్లు వెనకేసుకుంటున్నారే గాని



స్థానిక ప్రజలకు విద్యా ఉపాధి కల్పనలో విఫలమయ్యారు. గ్రామాల కనెక్టివిటీ రోడ్లు అద్వాన్నంగా ఉన్నా, అకాల వర్షాలకు కష్టపడిన రైతులకు పరిహారం లేక అల్లాడుతున్న వాటిని పట్టించుకునే వారే లేరు. రానున్నది ప్రజా ప్రభుత్వం జనసేన ప్రభుత్వం మీరందరూ కూడా పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు జనసేన పార్టీ సిద్ధాంతాలకు వారదులుగా వ్యవహరించి జనాలకు చేరువై పార్టీని గెలిపించాలి. ఈ కార్యక్రమంలో కిషోర్ తో సాయి, షారు, కాషిఫ్, షాజహాన్,రుషి,షామీర్, నవీన్, ప్రసాద్, ప్రశాంత్ గౌడ్, హేమ చంద్ర యాదవ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వడిసలేరు గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**రంగంపేట ( జనస్వరం )** : వడిసలేరు గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా రూపుదిద్దారు. జనసేన నాయకులు మాట్లాడుతూ మండుతున్న ఎండల నుంచి ప్రజల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి సేవ స్ఫూర్తితో నిర్వహిస్తున్న చలివేంద్ర కేంద్రం నిర్వహిస్తూ ప్రజల యొక్క దాహార్ధి తీర్చుతున్న జనసేన శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గ్రామ అధ్యక్షులు బద్దే వరప్రసాద్, రంగంపేట మండలం పార్టీ కవలపల్లి లోవ రమేష్, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో వైసీపీ కి ఎదురుదెబ్బ : జనసేన పార్టీలోకి చేరికలు

**అనకాపల్లి ( జనస్వరం )** : అనకాపల్లి నియోజకవర్గం అనకాపల్లి మండలంలో మేజర్ పంచాయతీ అయిన తుమ్మపాలకు చెందిన వైసీపీ ముఖ్య నాయకులు పల్లెల గణేష్ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి తన 70 మంది అనుచరులతో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు గారి సమక్షంలో జనసేన పార్టీ లోకి చేరారు. తుమ్మపాలలో జరిగిన సభలో భాస్కరరావు గారు వారికి జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాల్లో మార్పు కేవలం పవన్ కళ్యాణ్ గారితోనే సాధ్యం అని అన్నారు. రాష్ట్రంలో తన సొంత డబ్బుతో ప్రజలకు సేవ చేస్తున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ గారే అని పేర్కొన్నారు. పార్టీ మీద నమ్మకంతో పల్లెల గణేష్ గారు లాగా ఇంకా ఎంతో మంది నాయకులు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. జనసైనికుల సమిష్టి కృషితో అనకాపల్లిలో మరియు రాష్ట్రంలో జనసేన జెండా తప్పకుండా ఎగురుతుంది అని తెలిపారు. అనంతరం పల్లెల గణేష్ గారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు తమను ఎంతో ఆకర్షించాయని అన్నారు. అనకాపల్లి లో జనసేన పార్టీ ని గెలిపించి భాస్కరరావు గారిని అసెంబ్లీ కి పంపించేందుకు తాము అందరం కృషి చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు మంగా ఈశ్వర్, గెంజి సత్యారావు, శ్రీరాందాస్ గోవింద్, మాట్రూ దామోదర్, రాయి జనార్ధన్, నగిరెడ్డి పవన్, కోన దుర్గ, నాగేశ్వరావు, బంటు రవి, కొసిరెడ్డి త్రినాధ్, సేనాపతి రవి, పోతిన సాధుబాబు, కోనేటి లోవరాజు, కొమురు ప్రసాద్, కరణం రాము, బొబ్బది రమణ తదితరులు పాల్గొన్నారు



### ఆముదాలవలస నియోజకవర్గంలో జనంకోసం జనసేన కేశవదాసు పురం

**ఆముదాలవలస ( జనస్వరం )** : పొందూరు మండలం ( కేశవదాసు పురం గ్రామంలో ) ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు గారి ఆధ్వర్యంలో జనంకోసం జనసేన కార్యక్రమం జరిగింది. ఇంటి ఇంటికి వెళ్ళి జనసేన పార్టీ సిద్దాంతాలు, షణ్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకి అండగా నిలబడే విధానం మరియు నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలుతో కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంతో వివరించడం జరిగింది. గ్రామంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఆయనతో పాటుగా మండల నాయకులు యలకల రమణ, జర్జపు శ్రీరామ్, హరీష్, వసంత్, రాజు, గణేష్, గోవింద, నీలకంఠం, రాము, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ని ఏళ్ళు రోడ్ మరమ్మత్తు పేరుతో ఏప్రిల్ ఫూల్ చేస్తరు : ఆముదాలవలస జనసేన నాయకులు




**ఆముదాలవలస ( జనస్వరం )** : ఏళ్ళతరబడి రాజకీయలో ఉద్దపండితులుగా ఉన్న మీకు ప్రజా ఆవేదన రోడ్ల దుస్థితి కనపడటం లేదా ? జనసేన నాయకులు ఉదయ్ శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రెండూ నియోజకవర్గాలకు ప్రధాన రహదారి, నిత్యం రాకపోకలుతో రద్దీ, సుదూర ప్రాంతాలకు వెళ్ళే వాళ్ళకి అందుబాటులో ప్రధాన రైల్వే స్టేషన్, నిత్యము వ్యాపార రాకపోకలు, వైద్యం కోసం జెమ్స్ హాస్పిటల్ ఇలా ఎన్నో వాటితో నిరంతరం రద్దీగా ఉండే రహదారి. పాలకులు మారుతున్న రోడ్ దుస్థితి మారదు, ప్రతి వారం ఏక్సిడెంట్ ఏడాదికి 20 పైన మరణాలు సంభవించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు & ప్రభుత్వం. రాష్ట్ర ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా పక్షంలో జన సేన అధినేత రోడ్ల సమస్యా గుర్తు చేయడం జరిగింది, అప్పటి నుంచీ నాయకులు అధికారులు టెండర్ టెండర్ అని వివరణలు ఇవ్వటం తప్పా ఫలితం శూన్యం. రోడ్ ప్రమాదం లో క్షతగత్రులు మీరు మీ కుటుంబ సభ్యులు అయితే అప్పుడూ స్పందిస్తారా అని శ్రీకాకుళం నియోజక వర్గ జనసేన నాయకుడు ఉదయ్ శంకర్ ప్రశ్నించారు. శ్రీకాకుళం ఆముదాలవలస ప్రధాన రహదారి సమస్యా పరిష్కారం పేరుతో 4ఏళ్లుగా ఇరు నియోజక వర్గ ప్రజలను ఏప్రిల్ ఫూల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. శ్రీకాకుళం జనసేన నాయకులు బమ్మిడి సిద్దు. జనసేన అధ్యక్షుల స్ఫూర్తి తో గతంలో కూడా ఇదే ఆంధ్ర ప్రదేశ్ రోడ్స్ పరిస్థితి పై ప్రభుత్వ అధికారులు & ప్రభుత్వంకి చూపించడం జరిగింది. సమస్యపై కళ్యాణ్ గారు గళం ఎత్తిన ప్రతిసారీ నేటి ప్రభుత్వం తుతు మంత్రంగా చర్యలు తీసుకుంటున్నట్టు సోషల్ మీడియా ప్రచారాలు, కొందరు వైసీపీ నాయకులు ప్రెస్ మీట్ తప్పా నేటికీ ఏక్కడ ఎలాంటి కార్యాచరణ లేదు. ముఖ్యంగా ఇద్దరూ మంత్రులు & ఒక స్పీకర్ ఉన్న మన శ్రీకాకుళం జిల్లా లో. రెండూ నియోజక వర్గాలకు ఇద్దరూ సీనియర్ మంత్రులూ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాన రహదారి అయిన శ్రీకాకుళం అముదల వలస ప్రధాన రహదారి ఇప్పటికి దయనీయ స్థితిలో ఉంది. 4ఏళ్లుగా ఎన్నో ఏక్సిడెంట్ ఎందరో మృత్యు ఒడిలోకి చేరిన ఈ నాయకులు ప్రజా సమయాలను కనీసం పట్టించుకోవడం లేదు. శ్రీకాకుళం అముదల వలస ప్రధాన రహదారి లో ప్రముఖ హాస్పిటల్ అయిన జెమ్స్, ఎన్నో విద్యాసంస్థలు , కర్మాగారాలు దారి ఇంతటి దయనీయ స్థితిలో ఉండడం చాలా బాధాకరం. ఇప్పటికైనా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలా కన్నీరు తుడవాలి అని శ్రీకాకుళం జన సేన నాయకులు బమ్మిడి సిద్దు కోరుతున్నారు.

## బొంతువారి పాలెంలో స్మశాన వాటికలో స్నాన ఘట్టాలను, ప్రహరీ గోడను నిర్మించిన జనసేన నాయకులు



**తణుకు ( జనస్వరం )** : తణుకు నియోజకవర్గం అత్తిలి మండలం బొంతు వారి పాలెం మధ్య వీధిలో నివసిస్తున్న వారికి స్మశాన వాటికలో స్నానానికి నీటి కుళాయిలు లేనందున బొంతువారి పాలెం మధ్య వీధి రామాలయ సంఘం సభ్యుల కోరిక మేరకు అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ గారి ఆర్థిక సహాయంతో స్నానానికి నీటి కుళాయిలు మరియు రామాలయం చుట్టూ మరియు రావి చెట్టు చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నీటి కొళాయిలను తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొంతువారి పాలెం మధ్య వీధి రామాలయం సంఘ సభ్యులు విడివాడ రామచంద్ర రావు దాసం ప్రసాద్ గారిని MPTC మరియు 18 వ వార్డు మెంబర్ని ను దిరిశాల వెంకట్ ని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ సెక్రటరీ దిరిశాల వెంకట్, MPTC బుద్దాల రాంబాబు, 18 వ వార్డు నెంబర్ ఈదూరు రాంబాబు, కట్ట అప్పలపల్లి మరియు అత్తిలి మండలం తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనసైనికులకు అండగా నిలిచిన దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు





దెందులూరు ( జనస్వరం ) : తిమ్మనగూడెం గ్రామ జనసైనికులు స్థానిక వై.సి.పి నాయకులు గుంతలు పడిన తారు రోడ్డును మట్టితో పూడ్చిన వైనం గురించి సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు వారిని రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టారు. జనసైనికులు స్పందించినందుకు తిరిగి వారిపైనే పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసి, అర్ధరాత్రి స్టేషనుకు పిలిపించి విచారించి, మరల ఉదయాన్నే రమ్మనడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక జనసైనికులు దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు గారి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి సంబంధిత పోలీసు అధికారులు (సి.ఐ, ఎస్.ఐ గార్లతో) మాట్లాడి జనసైనికులను స్టేషను నుండి పంపించవలసిందిగా కోరడం జరిగింది. తదుపరి వారిని స్టేషను నుండి విడిపించి తీసుకురావడానికి జనసేన నాయకులు మేడిది రిత్వి గారు అందుబాటులో ఉండటంతో వారిని మరియు దేశంశెట్టి వాసు గార్లను స్టేషను వద్దకు పంపడం జరిగింది. మేడిది రిత్వి గారు ఫిర్యాదు చేసిన వై.సి.పి నాయకులతో సామరస్యంగా మాట్లాడి, పోలీసు వారి సమక్షంలో ఇరువురికి తగు సూచనలు అందించి, జనసైనికులను సురక్షితంగా తీసుకురావడం జరిగింది. ఈ విషయంపై కొఠారు ఆదిశేషు గారు స్పందించి, ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రశ్నించినందుకు కేసులు పెట్టినా జనసైనికులు ఏ మాత్రం బెదిరిపోరని, వైఫల్యాలను ఎత్తిచూపి, ప్రజా సమస్యలపై జనసేన పోరాడుతూనే ఉంటుందని, జనసైనికులందరికీ పార్టీ తరుపున ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఎవరూ భయపడవలసిన పనిలేదని భరోసా ఇచ్చారు.

## ముస్లింల ద్రోహి ఎమ్మెల్యే ముస్తఫా : రాష్ట్ర మైనారిటీ నేత షేక్ నాయబ్ కమాల్



గుంటూరు ( జనస్వరం ) : ముస్లిం సమాజం నిన్ను నమ్మి రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా గెలిపిస్తే పది సంవత్సరాలుగా ముస్లింల అభివృద్ధికి ఏమీ చేయకపోగా ముస్లింల సంక్షేమానికి వెన్నుదన్నుగా ఉన్న అంజుమన్ స్థలాలను బినామీల పేరుతో కబ్జా చేయాలని చూడడం క్షమించరాని నేరమని, ముస్లింల ద్రోహిగా ముస్తఫా చరిత్రలో నిలిచిపోయాడని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర మైనారిటీ నాయకులు షేక్ నాయబ్ కమాల్ అన్నారు. దిక్కూ మొక్కు లేని ఒక డమ్మీ సంస్థ పేరుతో కోట్ల రూపాయల అంజుమన్ స్థలాలను కబ్జా చేయాలని చూస్తున్న తూర్పు శాసనసభ్యుడు మహమ్మద్ ముస్తఫ పై ఆయన మండిపడ్డారు. సోమవారం ఆయన జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరితో కలిసి విలేకరులతో మాట్లాడారు ముస్లింల అభివృద్ధికి ఉపయోగపడాల్సిన అంజుమన్ స్థలాలను ధారాదత్తం చేయటానికి నీకున్న అర్హతలేమిటని ముస్తఫా ని ప్రశ్నించారు. నీకు అంతగా ఆ సంస్థపై ప్రేమ ఉంటే నువ్వు కొన్నాళ్లుగా అక్రమంగా సంపాదించిన ప్రజాధనంలో కొంతభాగాన్ని ఇవ్వాలన్నారు. అంజుమన్ సంస్థకు కేర్ టేకర్ గా నీ తమ్ముడు కర్ణుమాని పెట్టుకుంది స్థలాలను దోచుకునేందుకేనా అని ధ్వజమెత్తారు. కనురెప్పే కాటేసిన చందాన కాపాడాల్సిన వాళ్లే కబ్జాలు చేయటానికి ప్రయత్నం చేయటం అత్యంత దుర్మార్గమన్నారు. గతంలోనూ రెడ్డి పాలెంలో కోట్ల విలువైన వక్ఫ్ బోర్డ్ స్థలాలను నీ కుటుంబ సభ్యుల పేరిట దోచుకోవాలని చూడటాన్ని ముస్లింలు ఇంకా మరచిపోలేదని మండిపడ్డారు. మీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని విలువైన ఆస్తుల్ని కొల్లగొడుతుంటే ఆయన స్ఫూర్తితో నువ్వు ముస్లింల అభివృద్ధికి కేటాయించిన స్థలాలను దోచుకోవాలని చూస్తున్నవా అని దుయ్యబట్టారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన ముస్తఫాకి ఇవ్వే చివరి ఎన్నికలని అర్థమైందన్నారు. అందుకే దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలన్నా చందంగా వక్ఫ్ బోర్డ్ , అంజుమన్ ఆస్తుల్ని దోచుకోవటమే లక్ష్యంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు చెందిన వక్ఫ్ బోర్డ్ , అంజుమన్ స్థలాలలో ఒక్క అంగుళం దోపిడీకి గురైన జనసేన పార్టీ సహించదన్నారు. అంజుమన్ స్థలం విషయంలో ముస్తఫా ఒక్క అడుగు ముందుకు వేసినా జనసేన పార్టీ తరుపున తీవ్రస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. వక్ఫ్ బోర్డ్ , అంజుమన్ స్థలాల విషయంలో జరుగుతున్న కబ్జాల పర్వంపై సమగ్ర నివేదికను త్వరలోనే తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు నాయబ్ కమాల్ తెలిపారు.

## వేమూరు నియోజకవర్గంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**వేమూరు ( జనస్వరం )** : వేమూరు నియోజకవర్గంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం జరిగింది. జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లను అభినందించి, సత్కరించారు. వారిని శాలువాతో సన్మానం చేసి అమ్మవారి షీల్డు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు అవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు (జనసైనికుడు) కు ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు

కృష్ణా ( జనస్వరం ) : చందర్లపాడు మండలం వెలది కొత్తపాలెం గ్రామంలో ఇటీవల కాలంలో అప్పులు బాధ తాళలేక ఆత్మహత్య చేస్తున్న కౌలు రైతు మరియు జనసేన పార్టీ మద్దతుదారుడైన కాలితిరిపి వెంకటేష్ కుటుంబాన్ని జనసేన నాయకులు పరామర్శించారు. జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బోలియశెట్టి శ్రీకాంత్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు. వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ శ్రేణుల తరపున 25,000/- రూపాయలు సహాయాన్ని వారి కుటుంబానికి అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండల అధ్యక్షులు వడ్డెలు సుధాకర్, వీరులపాడు మండల అధ్యక్షులు బేతంపూడి జయరాజు, సురా సత్యనారాయణ, ఆకుల వెంకట్ మరియు జనసేన పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ సర్పంచి పిలుస్తున్నాడు అని పిలిపించి మహిళను వివస్త్ర ను చేసి కొట్టడం దారుణం



**నెల్లూరు ( జనస్వరం )** : సర్వేపల్లి నియోజక వర్గం పొదలకూరు మండలంలో మహిళపై వైసీపీ నాయకుల దాడిని ఖండిస్తూ ఆత్మహత్యా ప్రయత్నం చేసి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి లో కోలుకుంటున్న బాధితురాలిని జనసేన జిల్లా ప్రధన కార్యదర్శి గునుకుల కిషోర్ పరామర్శించారు. మంత్రి గారి నియోజక వర్గం చాటగుట్ల లో వారి నాయకులు జరిపిన ఈ దాడి సభ్య సమాజం సిగ్గపడేలా వుందన్నారు. సర్పంచి తన వాడే అని అహంకారం తో వ్యవహరించిన పెంచలయ్య కు శిక్ష పడే వరకూ బాధితులకు జనసేన తరపున తోడుగా వుంటాం. పేదల పట్ల కనికరం లేకుండా దాడి చేయటం అమానవీయం, ఒంటరి మహిళల పై ఈ విధంగా దాడి జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ₹10000 ల అప్పు తిరిగి ఇవ్వక పోతే ఇలా కొట్టమని చెప్పిందా మీ వై సీ పీ అధిష్టానం. అది కూడా అక్క బాకీ వుంటే చెల్లి పై దాడి చేశారు. ఏమి చేసినా చెల్లుతుందా మీ నాయకులకు అనాగరికంగా పేద మహిళల పై దాడి చేసిన వారిని కటినంగా శిక్షించాలి. అధికార మధం తో వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు ఈ సారి సరైన బుద్ధి చెప్పండి. అన్ని వర్గాల అభివృద్ధి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో కిషోర్ తో లక్ష్మన్, బలచంద్ర, రాజేష్, శ్రీను, ప్రతాప్,సాయి దీపక్,ప్రశాంత్ గౌడ్, మౌనేష్, వర, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## జై పవన్ కళ్యాణ్ అని నినాదాలు చేసినందుకు విద్యార్థులను పోలీసులతో కొట్టించిన మంత్రి గుడివాడ అమర్నాథ్



**అనకాపల్లి ( జనస్వరం )** : జనసేన పార్టీ పేరు విన్నా లేదా పార్టీ నినాదం విన్నా మంత్రి అమర్ ఎందుకు భయపడుతున్నాడో తెలియదు అని అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు అన్నారు. అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి అనకాపల్లి మెయిన్ రోడ్ వద్దకు వచ్చిన మంత్రి అమర్ ఆ పక్కనే ఉన్న ఒక ప్రైవేట్ కళాశాలలో ఉన్న కొంతమంది విద్యార్థులు జై జనసేన అని నినాదాలు చేశారు. కలెక్టర్ స్థాయి అధికారుల సమక్షంలో మంత్రి అమర్ పోలీస్ ఎస్ ఐ దివాకర్ ని ఆ విద్యార్థుల సంగతి చూడమని పంపిస్తే కనీసం సంస్కారం లేకుండా ఎస్ఐ ఆ కళాశాల భవనంలోకి ప్రవేశించి జై జనసేన అని నినాదాలు చేసిన విద్యార్థులను జుత్తు పట్టుకుని ఈడ్చుకెళ్ళి పచ్చి బూతులు తిడుతూ వారిని చితకబాదడం చాలా దారుణమని అన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులను ఒక అసాంఘిక వ్యక్తులు లాగా క్రూరంగా కొట్టడం ఎక్కడా జరగలేదు అని అన్నారు. పోలీస్ యూనిఫామ్ లో లేని కొంత మంది వ్యక్తులు సైతం కళాశాలలోకి దూరి విద్యార్థులను కొట్టడం చూస్తుంటే ఇదొక కుట్రపూరితమైన చర్య గా భావించవచ్చు అని అన్నారు. విద్యార్థులు పై దాడి చేసిన ఎస్ఐ దివాకర్ ని తక్షణమే సస్పెండ్ చేసి అతని చేత విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో అనుకూల పరిస్థితులతో పాటు ప్రతికూల పరిస్థితులకు కూడా సిద్ధంగా ఉండాలి తప్ప ఎవరైనా పార్టీ నినాదాలు చేస్తే భౌతిక దాడులు చేయించడం లాంటి పిరికిపంద చర్యలను అమర్ మళ్ళీ పునరావృతం చేసినా జనసైనికుల జోలికి వచ్చినా అమర్ అనకాపల్లి లో తిరగలేని పరిస్థితులు ఏర్పడుతాయి అని హెచ్చరించారు. అనంతరం అనకాపల్లి డీఎస్పీ ని కలిసి సంబంధిత ఎస్సై పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. తప్పకుండా సంఘటన పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇచ్చారు. అనంతరం పోలీసుల దాడి కి గురైన విద్యార్థుల్లో ఒకరైన జనసేన సానుభూతిపరుడు ఉపేంద్ర ని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా తీవ్ర భయందోళనలో ఉపేంద్ర తల్లి గారిని కలిసి భాస్కరరావు గారు దైర్యం చెప్పారు. తప్పకుండా జనసేన పార్టీ తరపున తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమం అనంతరం విద్యార్థి ఉపేంద్ర తన ఇంటిపై ఎగరేసేందుకు అనకాపల్లి జనసేన కార్యాలయానికి వచ్చి జెండా తీసుకుని వెళ్ళాడు. ఈ సందర్భంగా భాస్కరరావు గారు ఆ యువకుడికి జెండా అందజేశారు.

## ఉండవల్లి జనసేన పార్టీ గ్రామ కమిటీ నియామక సమావేశం



**మంగళగిరి ( జనస్వరం )** : ఉండవల్లి గ్రామంలో తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనసేన పార్టీ గ్రామ కమిటీ నియామక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ముందుగా పోలకంపాడు వద్ద నుంచి భారీ ర్యాలీతో, మహిళలు హారతులతో చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఆహ్వానించడం జరిగింది. అలాగే ఉండవల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి మరియు ఉండవల్లి గ్రామంలోని వంగవీటి మోహన్ రంగా గారి విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. తదనంతరం బైక్ ర్యాలీతో ఉండవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉండపల్లి గ్రామ కమిటీ నియామక సమావేశం సభా ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. తదనంతరం నూతనంగా నియమితులైన ఉండవల్లి గ్రామ కమిటీ సభ్యులకు నియమిక పత్రాలు చిల్లపల్లి శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆమోదంతో నూతనంగా నియమితులైన ఉండవల్లి గ్రామ కమిటీ సభ్యులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆనాడు వంగవీటి మోహన్ రంగా గారిని పోగొట్టుకున్నాం. కానీ ఈనాడు ప్రజల భవిష్యత్తు శ్రేయస్సు కొరకు నిలబడిన పవన్ కళ్యాణ్ గారిని మనమందరం కలిసికట్టుగా కాపాడుకుంటూ రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారు సీఎం అయ్యేవిధంగా మనమందరం ఆయన వెంట ఉండాలని అన్నారు. అలాగే జనసేన పార్టీ కోసం కార్యకర్తలు, జన సైనికుల కోసం పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా 6000 పైచిలుకు సభ్యతాలను నమోదు చేసిన గుంటూరు జిల్లాలోని మంగళగిరి నియోజకవర్గం మూడో స్థానంలో ఉందని, ఉండవల్లి గ్రామంలో సుమారుగా 600 సభ్యత్వాలు పైగా చేసిన గ్రామం మనం ఉండవల్లి గ్రామం అని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. తదనంతరం ఉండవల్లి గ్రామ జనసైనికుడు షేక్ మున్నీ గారు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గం నాయకుల ఆర్థిక సాయంతో వారి కుమార్తెలు పేరుమీద 25 వేల రూపాయలు బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి సంబంధిత బాండును వారి కుటుంబ సభ్యులకు చిల్లపల్లి శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులకు, గుంటూరు జిల్లా నాయకులు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు, MTMC కమిటీ సభ్యులు, రాష్ట్ర చేనేత వికాస విభాగం కమిటీ సభ్యులు, మంగళగిరి, తాడేపల్లి దుగ్గిరాల కమిటీ సభ్యులు, ఉండవల్లి గ్రామ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలకు, వీరమహిళలు, జనసేన పార్టీ సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలవలస – రాపాక జంక్షన్ లో జనంకోసం జనసేన

**ఆముదాలవలస ( జనస్వరం )** : ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం ( రాపాక జంక్షన్ ) ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇంటి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, షణ్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకి అండగా నిలబడే విధానం మరియు నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలుతో కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంతో వివరించారు. గ్రామంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఆయనతో పాటుగా మండల నాయకులు యలకల రమణ, చిన్నమనాయుడు, లోలుగు సురేష్, అసిరినాయుడు, శిమ్మినాయుడు, వసంత్, ప్రసాద్, గోవిందా, గణేష్, జగదీష్, రాజు, సింహాద్రి, సూరిబాబు, మున్న, మణి, పాల్గొన్నారు.

## ఏలూరులో శంకుస్థాపనలు చేసి గాలికొదిలేసిన మెడికల్ కళాశాలు : అప్పలనాయుడు





ఏలూరు ( జనస్వరం ) : ఏలూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 404 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 25 ఎకరాల స్థలంలో మెడికల్ కళాశాల నిర్మాణానికి 2019 అక్టోబర్ 4న అట్టహాసంగా శంకుస్థాపన చేశారు.. మెడికల్ కళాశాలకు అనుబంధంగా మెడికల్ కాలేజ్ సిబ్బందికి, టీచింగ్ స్టాఫ్ కు రెసిడెన్షియల్ క్వార్టర్స్, ఉన్నాయి. వీటితోపాటు మెడికల్ కళాశాలకు 38 కోట్ల రూపాయలతో రెండు భవనాలు, టీచింగ్, నాన్ టీచింగ్, భవనాలు ఉన్నాయి.. ఈ ఏడాది ఆగస్టు 23 నాటికి మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలు పూర్తి చేసి, మెడికల్ కళాశాలలో విద్యార్థులకు ఎంబిబిఎస్ అడ్మిషన్లు ప్రారంభించడానికి భవన నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో విద్యార్థులకు ఎంబిబిఎస్ కోర్సులో ప్రవేశానికి అవకాశం లేకుండా పోయింది.. దీంతో ఎంబిబిఎస్ కోర్స్ చదివే విద్యార్థులు నిరాశకు గురయ్యారు.. మెడికల్ కళాశాల భవనాలు, ఆసుపత్రికి ల్యాబ్ లు, సిబ్బంది, అనుబంధ భవనాల నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో,మెడికల్ కళాశాల తనిఖీకి వచ్చిన నేషనల్ మెడికల్ కౌన్సిల్ టీం ఇక్కడ జరుగుతున్న పనుల తీరు, అనుబంధ భవనాల నిర్మాణాల తీరు, శాశ్వత భవనాలు పూర్తి కాకపోవడంతో, మెడికల్ కాలేజీకి అనుమతులకు ఇవ్వకుండా ఇదేం భవన నిర్మాణాలు అంటూ వెనుతిరిగింది.. కానీ మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ మరో 30 నెలల్లో మెడికల్ కళాశాల భవనాల నిర్మాణం పూర్తి చేసి ఎంబిబిఎస్ కోర్సును మెడిసిన్ విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారని, నిబంధనలకు అనుగుణంగా భవనాల నిర్మాణం జరగట్లేదని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆరోపిస్తున్నారు..

## వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ యే జనసేన పార్టీ ధ్యేయం : చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం ( జనస్వరం ) : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ విముక్తి ఆంధ్ర ప్రదేశ్ యే జనసేన పార్టీ ధ్యేయమని పవన్ కళ్యాణ్ లక్ష్యమని వైసీపీ పార్టీని గద్దె దింపాలని పవన్ కళ్యాణ్ గారు నడుము బిగించి బిజెపి పెద్దలతో మంతనాలు చేశారని పేర్కొన్నారు. ఎందుకంటే ఒక దుర్మార్గమైన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉంటే ఈ రాష్ట్ర ప్రజలు ఎంత నష్టపోతారో తెలియజేసి ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాలు తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ విముక్తి కోసం సన్నద్ధం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో బిజెపి పెద్దలతో పవన్ కళ్యాణ్ సంప్రదించారని తెలియజేశారు. అదేవిధంగా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎప్పుడు ఎవ్వరూ విమర్శలు చేసిన ఛాలెంజ్ లు చేయడం వదిలేసి నేను అవినీతికి పాల్పడలేదని కాణిపాకం స్వామివారి మీద ప్రమాణం చేసి నీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పేర్కొన్నారు.

## మండపేటలో టీడీపీ, వైసీపీ నుండి జనసేనలో చేరికలు

**కొత్తపేట ( జనస్వరం )** : ఆలమూరు మండలం, కలవచర్ల గ్రామంలో జనసైనికులు ఆదివారం జనసేన ఇంఛార్జి బండారు శ్రీనివాస్ కు ఘనస్వాగతం పలికి కొత్తూరు సెంటర్ నుండి కలవచర్ల గ్రామము ఎస్సీ పేట వద్దగల డా. బాబు జగ్జీవన్వన్ రాం విగ్రహం వరకు బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళుర్పించిన ఆయన్ను అక్కడ నుండి కాలి నడకన ఆకులమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు అభిమానులు ఘనస్వాగతం పలికారు. వైఎస్ఆర్సిపి మరియు టిడిపి పార్టీల నుండి భారీ ఎత్తున గుత్తుల నాగేశ్వరరావు(టీడీపీ గ్రామ ఉప సర్పంచ్) వైసిపి వనుం రమేష్ ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పలు సామాజిక వర్గాల నుండి(ఎస్సీ, బీసీలు) సుమారు 150 మందికి పైగా జనసేన కుటుంబంలోకి వచ్చిన వారిని పార్టీ కండువా కప్పి బండారు శ్రీనివాస్ సాధరంగా ఆహ్వానించారు. అనంతరం బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నాయకత్వం పటిమ, పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి ఆకర్షితులై వివిధ పార్టీలకు



చెందిన పలువురు జనసేనలో చేరుతున్నట్లు తెలిపారు. సీఎం జగన్మోహనరెడ్డి చేస్తున్న కుట్రలు, ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని, మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఆసరాగా ఉండి, అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి, మచ్చ లేని నాయకుడుగా ప్రజల అభిమానం సంపాదించుకొన్న పవణ్ కళ్యాణ్ ను సీఎం చేయడం కొరకు పతి ఒక్కరూ సిద్ధపడి ఉన్నారని, పేదలకు బరోసా ఇచ్చే నాయకుడు పవన్ కళ్యాణ్ అనే ధీమా ప్రజల్లో ఉంది కాబట్టి వైసీపీ, టీడీపీ పార్టీలకు గుడ్‌బై చెప్పి జనసేన పార్టీలో చేరారని చెప్పుకొచ్చారు.

## మంత్రిగారూ.. ఈ ప్రశ్నలకు బదులివ్వండి ! మేరుగు నాగార్జునను ప్రశ్నించిన సోమరౌతు అనూరాధ



**వేమూరు ( జనస్వరం )** : మంత్రి గారూ మీ ప్రభుత్వం రాష్ట్ర కోసం, ప్రజల కోసం ఏం చేసిందో చెప్పండి' అంటూ జనసేన నాయకురాలు సోమరౌతు అనూరాధ రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జునను ప్రశ్నించారు. గ్రామంలో గడప గడపకు కార్య క్రమంలో పాల్గొన్న మంత్రి జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ ఇంటి వద్దకు వెళ్లగానే ఆమె 12 ప్రశ్నలతో కూడిన పత్రాన్ని ఆయనకు అందించారు. అందులో.. మన రాజధాని ఏది? ఎక్కడుంది?. ముఖ్యమంత్రి ప్రత్యేక హోదా తెస్తానన్నారు ఎక్కడ? వంటి ప్రశ్నలు సంధించారు. దీనికి మంత్రి స్పందిస్తూ.. మీరడిగే సమస్యల్లో ముఖ్యమంత్రి పరిధిలో ఉన్నవన్నీ పరిష్కరించామని, కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించే అవకాశం లేదంటూ అక్కడి నుంచి ముందుకు కదిలారు.

## దోమల్ని తరిమికొడదాం మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం : లోకం మాధవి



**నెల్లిమర్ల ( జనస్వరం )** : నెల్లిమర్ల నియోజకవర్గంలో గ్రామ గ్రామంలో పర్యటిస్తున్న లోకం మాధవి గారికి ఎంతో మంది ప్రజలు మొరపెట్టుకున్న ప్రధాన సమస్య పారిశుధ్యం సరిగ్గా లేకపోవడం. దీనివలన దోమలు ఎక్కువ గా ప్రబలి చిన్న పిల్లలు మరియి పెద్దవారు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని మలేరియా, డెంగ్యూ ఎక్కువగా ఉందని కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది అధిక వ్యయంతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని ఖచ్చితంగా మీరు ఈ విషయంలో స్పందించాలి అన్నపుడు వివిధ పంచాయతీ సెక్రటరీలతో మాట్లాడారు లోకం మాధవి. ఆమెకి ఆశ్చర్యం కలిగించిన విషయం ఏంటంటే పంచాయితీ రికార్డులలో అయితే దోమల మందు కొట్టినట్టు ఉంది. కానీ, అక్కడ కార్యచరణ అయితే జరగలేదని లోకం మాధవి గారు తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లిన ఇది ప్రధాన సమస్యగా గుర్తించి మా సొంత వ్యయంతో ప్రతి పంచాయతీలో ఈ దోమల మందు కొట్టించాలని నిర్ణయించుకున్నామని లోకం మాధవి తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా జనసేన పార్టీ తెలంగాణ నివాళులు

**తెలంగాణ ( జనస్వరం )** : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ గారు కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలనగర్ డివిజన్ నందు గల బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతల్లో ఒకరు బాబూ జగ్జీవన్‌రామ్. రాజకీయాల్లో ఆచరణవాది. తంద్రి జీవన తాత్విక బాటలో అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకొని,జాతీయోద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని, దేశ రాజ కీయాల్లో ఒక సరికొత్త నినాదంగా మారిన వ్యక్తి. జాతీయ దృక్పథంతో పనిచేస్తూనే దళిత బహు జనోద్ధరణకు పూనుకున్న ప్రజ్ఞావంతుడు జగ్జీవన్‌రామ్. మానవ సమాజమార్పునకు దోహదపడే రాజ్యాంగ మార్గ పద్ధతుల పట్ల బలమైన నమ్మకంతో పనిచేశారు. గొప్ప దేశభక్తుడు, దార్శనికుడు, మానవీయ మూర్తి జగ్జీవన్‌రామ్‌ను 'భారత రత్న' వంటి అత్యున్నత పురస్కారంతో దేశం గౌరవించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ గారు. సుదీర్ఘకాలం



పార్లమెంటేరియన్‌గా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం.ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు, సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పిస్తున్నాము. దళిత హక్కుల పరిరక్షకుడు బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం. ఈ కార్యక్రమంలో తుమ్మల మోహన్ కుమార్,గడ్డం నాగరాజు, వెంకటలక్ష్మి, వెంకటేశ్వరరావు, మహేష్ రవీందర్, సునీల్, సురేష్, చందు, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రాం గారికి నివాళులు అర్పించిన జనసేన నూజివీడు నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు



**నూజివీడు ( జనస్వరం )** : నియోజకవర్గ ముసునూరు మండలం రమణక్కపేట గ్రామ పరిధిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 115 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.; నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు స్థానిక యువతతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జగ్జీవన్ రాం గారు కుల నిర్మూల కోసం ఆయన చేసిన కృషి,రాజకీయ ప్రస్థానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాశం నాగబాబు తో పాటు గ్రామ బాబు జగ్జీవన్ రాం కమిటీ సభ్యులు అముదాల సర్వేశ్వర రావు, ఆముదాల నోబుల్, ఆముదాల దేవదానం, ఆముదాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలను కలిపే పార్టీ జనసేన మాత్రమే : విజయవాడ జనసేన పార్టీ 47వ డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్

**విజయవాడ, (జనస్వరం)** : స్థానిక జనసేన పార్టీ 47 డివిజన్ కార్యాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి పుట్టినరోజు, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ పుట్టినరోజు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన సైనికుడు చెలపాగా సురేష్ దూండీ 2000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ కుల, మతాలను ఒకే తాటి పైకి తీసుకు వచ్చేందుకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని అన్నారు. అయన ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలందరూ ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితేనే బయటకి రావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మంతపురం రాజేష్, ముద్దాన రామారావు, పడాల రాంబాబు, బసవ నరేష్, ముత్యాలు, దుర్గారావు పాల్గొన్నారు.



## ఆచంట నియోజకవర్గంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు

ఆచంట ( జనస్వరం ) : భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆచంట నియోజకవర్గం జనసైనికులు ఆధ్వర్యంలో కొడమంచిలి గ్రామంలో డా బాబు జగజ్జీవనరావ్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమం లో ఆచంట నియోజకవర్గం జనసేన నాయుకులు, ఉమ్మడి పగో జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ ఉమ్మడి పగో జిల్లా జాయింట్ సెక్రెటరీ రావి హరీష్, ఆచంట నియోజకవర్గం కాపు సంక్షేమ సేన ఇంచార్జ్ తోట ఆదినారాయణ, జనసేనపార్టీ ఆచంట మండలం సెక్రెటరీ కాపవరపు రామకృష్ణ, వల్లూరు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కడిమి ఉమామహేశ్వర స్వామి, జనసేన సీనియర్ నాయుకులు కడలి శ్రీనివాస్, యేడిద తేజా విగ్నేష్, సలాది పెద్దిరాజు మొదలగువారు పాల్గొన్నారు.



## విజయవాడ పశ్చిమలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116వ జయంతి వేడుకలు



విజయవాడ ( జనస్వరం ) : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను విజయవాడ జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంగారు నూకరాజు, సోనీ గోవింద, కొరగంజీ వెంకటరమణ, పొట్నూరి శ్రీనివాసరావు, గంజి పవన్, బుట్టా సాయికుమార్, పులి చేరి రమేష్, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం ప్రారంభం

**విజయవాడ (జనస్వరం) :** పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించే ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం మొదటిరోజు 34 డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఖుద్దూస్ నగర్ వద్ద ప్రారంభమై నాలుగు అడ్డ రోడ్ల వరకు జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి మహేష్ కరపత్రాలు అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటుగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి గురించి వారు చేస్తున్న పోరాటాల గురించి తెలియజేసినారు ఈ సందర్భంగా స్థానికులు అనేక సమస్యలను మహేష్ దృష్టికి తెలియజేసినారు. వాటిలో ప్రధానంగా ఖుద్దుస్ నగర్ లో మురుగునీరు పారడం లేదని, చెత్త సరిగా ఎత్తడం లేదని, టిట్కో ఇళ్ల కోసం నాలుగు సంవత్సరాల కిందట డబ్బులు చెల్లించిన నేటి వరకు ఇల్లు అందలేదని, జగనన్న కాలనీల పేరుతో డబ్బులు కట్టాలని వాలంటీర్ల వేధింపులు ఎక్కువయ్యాయని, గతంలో కన్నా ప్రస్తుతం కిలో బొగ్గు రేటు 30 నుంచి 40 రూపాయల వరకు పెరగడం వలన రజకుల ఆదాయం తగ్గిపోయిందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మహేష్ మాట్లాడుతూ ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం తధ్యమని ఏ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారు తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున మహేష్ గెలుపు నల్లేరు మీద నడికేనని, పశ్చిమ నియోజకవర్గంలో గాని విజయవాడలో గాని నిజమైన దళిత సామాజిక వర్గానికి చెందిన ఒక్క వ్యక్తి కూడా నామినేటెడ్ పదవులు కేటాయించలేదని, కేవలం వారిని ఓటు బ్యాంకు గాని చూస్తున్నారని, దళితులని దగా చేసిన వ్యక్తిగా నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు మరియు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని ఇదే విషయాన్ని స్థానిక కార్పొరేటర్ పుణ్యశీల గారు కూడా చెప్పారని తనకు ఇచ్చిన చైర్మన్ పదవి ఓసి కోటాలోనే గాని దళిత కోటాలో కాదని ఆ విధంగా పార్టీ ఎందుకు ప్రచారం చేస్తుందో తనకు తెలియదని వారు బహిరంగంగానే చెప్పారని ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు సమాధానం చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. వారాహిపై అవాకులు చవాకులు పేలుతున్న వెల్లంపల్లి శ్రీనివాసరావు వారాహి కి మెకానిక్ గా పని చేసుకోవాల్సిందని ప్రత్యేక పూజల కోసం పశ్చిమ నియోజకవర్గంలో వారాహి కొచ్చిన ప్రజాస్పందన చూసి తన ఓటమి ఖరారు అయిపోయిందని ఆరోజు నుండే వెల్లంపల్లి శ్రీనివాసరావుకు భయం పట్టుకుందని, ఆవిర్భావ సభకు పవన్ కళ్యాణ్ గారు వారాహిపై ప్రచారం చేస్తే లక్షలాది మంది జనం వారి వెంటనడిచారని అప్పుడే ఈ రాష్ట్రంలో వైసిపి పార్టీకి ఇదే



చివరి అవకాశం అని అర్థమైందని అందుకే వారాహిపై అవాకులు చవాకులు పేలుతున్నారని మరొక మారు ఇలా మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, రెడ్డిపల్లి గంగాధర్, తిరపతి అనూష, బత్తుల వెంకటేష్, సిగానంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాసరావు, తమ్మిన లీలా కరుణాకర్, సోమి గోవింద్, ఏలూరు సాయి శరత్, n సంజీవరావు,స్టాలిన్ శంకర్, బోట్టా సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా అల్లు అభిమానులు, మెగా అభిమానులు, జనసైనికుల కలసికట్టుగా రక్తదానం

**గుంతకల్ ( జనస్వరం ) :** అన్నపూర్ణేశ్వరి డొక్కా సీతమ్మ, పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సేవ స్ఫూర్తితో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుంతకల్ పట్టణ అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం గోపి బ్లడ్ బ్యాంక్ నందు "మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ అభిమాన హీరో అల్లు అర్జున్ ఆలోచనలను, ఆశయాలను పుణికిపుచ్చుకొని సమాజ సేవ చేయడంలో అల్లు అభిమానులు ఎప్పుడూ ముందుంటారని అందుకు ఉదాహరణ ఈ "రక్తదాన శిబిరం" అని, భగభగ మండే సూర్యుని సైతం లెక్కచేయకుండా రక్తదాన శిబిరంలో సుమారు '60' మంది యువకులు ఎంతో సామాజిక బాధ్యతతో రక్తం దానం చేయడమే ఇందుకు గొప్ప నిదర్శనం అని కొనియాడారు. అల్లు అర్జున్ గొప్పతనం గురించి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కోరిక మేరకు అమలపాడు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఆ గ్రామ ప్రజలకి దాహార్తిని తీర్చడం, పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్లెక్సీలు కడుతూ మరణించిన అభిమానుల విషయంలో, మొట్టమొదటగా స్పందించి వారి కుటుంబాలకి ఆర్థిక సహాయం ప్రకటించడం.




2019 ఎలక్షన్స్ ప్రచార సమయంలో పవన్ కళ్యాణ్ కు ఆరోగ్యం బాగోక పోతే, డైరెక్ట్ గా పాలకొల్లు బహిరంగ సభా వేదిక వద్దకు వచ్చి పరామర్శించి నైతిక మద్దతు తెలపడాన్ని పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు ఎప్పటికీ మర్చిపోరని, ఇన్ని గొప్ప పనులుచేసిన ఒక వ్యక్తిని, గౌరవించి అభిమానించడం గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి గోపి, రాష్ట్ర సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, సీనియర్ అభిమానులు గాజుల రఘు, చికెన్ మధు. అల్లు అర్జున్ అధ్యక్షుడు రవికుమార్, అల్లు నాసిర్, అల్లు హరీష్ , హొన్నూర్, వెంకీ, మనోజ్, శీనా, అంజి,సాయి,యువరాజె,బన్నీ సాయి,చోటు,సూరి,హరి కసాపురం నిఖిల్ అజయ్, శీన, విరేష్ , అంజి, బన్నీ సాయి తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి నియోజకవర్గంలో జనవాణి – జన చైతన్య యాత్ర

**చీపురుపల్లి ( జనస్వరం ) :** జనవాణి – జన చైతన్య యాత్ర అనే పేరుతో ప్రజల్లోకి జన సైనికులు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు చీపురుపల్లి శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి గుడిలో పూజా కార్యక్రమము నిర్వహించారు. తదుపరి నియోకవర్గస్థాయిలో ఉన్న జన సైనికులు, నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు, వీర మహిళలు అందరూ కలసి 2024లో పవన్ కళ్యాణ్ గారిని సీఎం చేయడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించుకొన్నారు. ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను, కరపత్రాలను పంచడం జరిగింది. రానున్న రోజుల్లో నియోజకవర్గం మొత్తం కార్యక్రమాన్ని తీసుకెళ్లి జనసేనపార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌతు కృష్ణవేణి,



పెద్ది వెంకటేష్, ఎడ్ల. సంతోష్, బోడసింగి రామకృష్ణ, అప్పలనాయుడు, దన్నాన యేసు, గోళ్లబాబు, సత్య, కిషోర్, చందక బాల, జగదీశ్, బంటుపల్లి శంకర్, బాకూరి శ్రీను, ధనుంజయ, లెంక జగదీశ్, వినోద్ కుమార్, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేరంటాలపలెం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**అనకాపల్లి ( జనస్వరం ) :** ఈరోజు అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండలం పేరంటాలపలెం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గం ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భాస్కరరావు గారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికీ జనసేన పార్టీని తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉంది అని అన్నారు. గ్రామాల్లో జనసైనికులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తప్పకుండా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు జనసేన పార్టీ లోకి చేరారు. వీరికి భాస్కరరావు గారు కండువాలు



కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు పావాడ కామరాజు, ఉత్తాడ రామరాజు, కలగా శ్రీనివాసరావు, గొంతిన ఈశ్వరరావు, కరణం రమణ, ఊడి నూకరాజు మరియు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్న అన్నార్తులకు అన్నదానం చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ జన సైనికులు

గుడివాడ ( జనస్వరం ) : కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక రైల్వే స్టేషన్ ఏరియాలో యాచకులకు, పేదవారికి, మరియు ఆకలితో ఉన్న అనార్థులకు ఆహారం అందజేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ జనసైనికులు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(RK) మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అనే సంకల్పంతో శ్రీమతి డొక్కా సీతమ్మ గారి ఆశీస్సులతో జనసేన పార్టీ



అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా దాసరి వారి సుపుత్రుడు శివన్ హనుమ ఉయ్యాల వేడుక సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సహకారంతో యాచకులకు పేదవారికి ఆకలితో ఉన్న అనార్థులకు అన్నదానం చేయడం జరిగిందని తెలియజేసినారు చాలామంది పుట్టినరోజులు ఫంక్షన్లో వారి వారి బంధుమిత్రుని పిలుచుకొని ఎంతో సంతోషంగా ఉంటారు దయచేసి ఆ సంతోషం భాగంగా ఆకలితో ఉన్న అనర్థులకు ఆహార అందిస్తే ఆ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు.. మీ ఇరుగు పొరుగులో ఇప్పటికి చాలామంది పేదవారు ఉన్నారు మీ వంతు బాధ్యతగా ఒక్కరికి సహాయం చేసిన చాలు ఈ సమాజం ఆకలి లేని సమాజంగా ఉంటుంది ఉంటుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గుడివాడ పట్టణ జనసేనపార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మీరా షరీఫ్, సురేష్, చరణ్, శివ, ఆర్మీ వారియర్స్ పాల్గొన్నారు.

## మరణించిన జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మంజునాథ్ గౌడ

**రాయదుర్గం ( జనస్వరం ) :** రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ మండలంలోని హనకనహళ్ గ్రామానికి చెందిన క్రియాశీలక సభ్యుడు హరిజన తిప్పేస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు మరణించడం జరిగింది. సమాచారం తెలుసుకొన్న నియోజక ఇంచార్జి మంజునాథ్ గౌడ హనకనహళ్ కు చేరుకొని తిప్పేస్వామికి మృతదేహానికి పూలహారం వేసి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. అలాగే తిప్పేస్వామి సోదరుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు



అతనికి మెరుగైన వైద్యం అందిస్తామని మాటఇవ్వడం జరిగింది. మండల కన్వీనర్ రవికుమార్, బెళుగుప్ప మండల కన్వీనర్ సుదీర్, చంద్ర తిప్పయ్య, నాని, మనోజ్, విజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నే మా దరిద్రం, ప్రజా ప్రతినిధులా లేక పెద్దవాలంటీర్లా? : పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం)** : ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం మూడవరోజు 55వ డివిజన్ అధ్యక్షులు సోమీ గోవింద్ ఆధ్వర్యంలో స్థానిక నేత పల్నాటి ఆది పర్యవేక్షణలో పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎర్రకట్ట శ్రీ కోదండ రామాలయం వద్ద నుండి ప్రారంభమై సొట్ట అప్పారావు వీధి, తెల్లా వారి వీధి, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కొంతమంది వృద్ధులకు వేలిముద్రలు పడకపోవడం వలన వారికి పెన్షన్ నిలుపుదల చేయడంతో పాటు రేషన్ కార్డులు కూడా రద్దు చేయడం దుర్మార్గమని, కొండ ప్రాంతాల్లో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కొండ చర్యలు విరిగి పడుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం కనీస చర్యలు చేపట్టలేదని, వర్షాకాలంలో మట్టి జారి పడుతుందని, ఎండాకాలంలో తాగునీరు సమస్య విపరీతంగా ఉందని, పంపులు సకాలంలో రావడంలేదని, పగిలిపోయిన కాలువలకు కనీస మరమ్మత్తులు చేపట్టడం లేదని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను ఉపయోగంలోకి తెస్తే మురుగునీరు సమస్య తగ్గుతుందని, సమస్యలు చెబుదామనుకుంటే స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేరని కనీసం కార్పొరేటర్ కైనా సమస్యల గురించి వివరిద్దామనుకుంటే వారు కొండ ప్రాంతాలకు రాకుండా కిందకి వచ్చి వారికి కుదిరిన సమయంలో సమస్యలు చెప్పుకోమని చెబుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా పాయింట్ వద్ద మహేష్ మాట్లాడుతూ జగనన్నే మా నమ్మకం అనే మాట పచ్చి బూటకం అని, మాయ ఇసక పాలసీ తీసుకురావడం వలన రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు ఉపాధి, ఉద్యోగాలు లేక జగనన్నే మా దరిద్రమని ప్రజలు తిడుతున్నారని, స్టిక్కర్లు అంటించేందుకు ఎమ్మెల్యేలు మెడలో సంచులు వేసుకొని తిరగడానికి చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, వీరు పెద్ద వాలంటీర్లు లాగా కనపడుతున్నారని, ఇంటింటికి వెళ్లి జగనన్నే మా నమ్మకం అనే స్టిక్కర్లను వాలంటీర్లు ఎమ్మెల్యేలు అంటించిన ప్రజలు వాటిల్ని పీకి పారేస్తారని, అతి తొందరలోనే వైసీపీ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి పారద్రోలడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పవన్ కళ్యాణ్ ప్రకటించిన మేనిఫెస్టోలోని ముఖ్య అంశాలను మహేష్ ఇంటింటికి వివరించారు వాటిలో ప్రధానంగా బలమైన పారిశ్రామిక విధానం ద్వారా ఏటా ఐదు లక్షల ఉద్యోగాలను కల్పించే విధంగా పవన్ కళ్యాణ్ చర్యలు చేపడతారని ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పిస్తూ పాత పెన్షన్ అమలు అయ్యేందుకు కృషి చేస్తారని తెలియజేశారు. స్థానిక డివిజన్ అధ్యక్షులు సోమీ గోవింద్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కు దమ్ము ధైర్యం ఉంటే బ్యానర్లు పగలు మా ముందు తొలగించాలని దొంగల్లాగా రాత్రిపూట తొలగించడం పిరికి చర్య అని, రాబోయే ఎన్నికల్లో వెల్లంపల్లి శ్రీనివాసరావుకు ఓటమి తధ్యమని గెలిచేది పోతిన మహేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, రెడ్డిపల్లి గంగాధర్, బత్తుల వెంకటేష్, సిగానంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాసరావు, మల్లెపు విజయలక్ష్మి, తమ్మిన లీలా కరుణాకర్, ఏలూరు సాయి శరత్, గాదిరెడ్డి అమ్ములు, ఎన్. సంజీవరావు, వెన్న శివశంకర్, స్టాలిన్ శంకర్, బోట్టా సాయి, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ జనసేనపార్టీ లక్ష్యం : కోడూరు జనసేన నాయకులు



**రైల్వే కోడూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పెద్దలను కలిసి జనసేన బిజెపి భవిష్యత్ కార్యాచరణ సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఇందులో ముఖ్యంశంగా ప్రజా పీడిత ప్రభుత్వంగా మారిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందని కలిసిన అనంతరం మీడియాతో చెప్పడం జరిగింది. రైల్వే కోడూరు నుంచి కూడా నాలుగు పర్యాయములు గెలిచి నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన కొరముట్ల శ్రీనివాసులు గారిని కుర్చీ దించే విధంగా జనసేన పోరాటం చేస్తున్నామని పత్రికా ముఖంగా తెలుపుతున్నాము. రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉండేలా పోరాటం చేయలేక చేతులెత్తేసి కోడూరు రాజంపేట నియోజకవర్గ ప్రజల మనోభావాలను తుంగలో తొక్కిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులందరినీ బాయికాట్ చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలిపిస్తున్నాము. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ నినాదానికి అనుగుణంగానే రైల్వేకోడూరు నుంచి జనసేన తరపున పోరాటాలు ఉధృతం చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కోడూరు జనసేన సీనియర్ నాయకులు ఉత్తరాది శివకుమార్, మర్రి రెడ్డి ప్రసాద్, వర్ధన గారి ప్రసాద్, నగిరిపాటి మహేష్ పాల్గొన్నారు.

## చింతలపూడిలో జనంలోకి జనసేన – జనసేనలోకి జనం కార్యక్రమం

**చింతలపూడి ( జనస్వరం )** : "జనంలోకి జనసేన – జనసేనలోకి జనం" కార్యక్రమం లింగపాలెం మండలం తువ్వచిలకరాయుడుపాలెం గ్రామంలో బంటు సామ్యూల్ రాజు ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ మేకా ఈశ్వరయ్య అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల అధ్యక్షులు పంది మహేష్ బాబు, మాజీ మండల ప్రెసిడెంట్ మాదాసు కృష్ణ, ఉపాధ్యక్షులు తాళం మల్లేశ్వరరావు, పఠాన్ యాకువలి, చల్లా నాగబాబు, కార్యదర్శులు పంది సతీష్ కుమార్, పొదిల మహేష్, కలవకొల్లు నాగరాజు, సంయుక్త కార్యదర్శి ముత్యాల నాగేంద్ర, వీరమహిళ బంటు సంధ్యారాణి, ముఖ్య నాయకులు సాయిల ప్రేమ్ కుమార్, కొత్తపల్లి గ్రామ జనసైనికులు దేవిని రాంబాబు, మండపాటి మణికంఠ, వినీల్, సురేంద్ర, మరియు తువ్వచిలకరాయుడుపాలెం జనసైనికులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం మరొకసారి తుగ్లక్ పరిపాలనకు నిదర్శనం



**పెందుర్తి ( జనస్వరం )** : జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ గారు జనసేన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్ రెడ్డి గారు ప్రారంభించిన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం మరో తుగ్లక్ పరిపాలనకు నిదర్శనం అని వాపోయారు. గత 4 సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితి మరింత దైనియంగా తీసుకెళ్లినందుకా, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటన చేయనందుకా, మహిళలకు సాధికారిక కల్పించినందుకా, పర్యావరణాన్ని పాడు చేసినందుకు, అందరికీ ఇల్లు అని చెప్పి మోసం చేసినందుకా, బడుగు బలహీన వర్గాలు జీవించడానికి అనుకూలంగా లేని రాష్ట్రాన్ని తయారు చేసినందుకా, పరిశ్రమలు తీసుకొని రాకుండా ఉన్నందుకా, మద్యపానం నిషేధం అని చెప్పి మద్యం అమ్మకాలు ప్రభుత్వాలు చేపట్టి ఆర్థికంగా లాభాలు సంపాదించినందుకు, రాష్ట్రానికి క్యాపిటల్ నియమించినందుకా, ఇలా చెప్పుకుంటూ పోతే ఎందుకు మరలా నీకు అవకాశం ఇవ్వాలని చెప్పి ప్రజల్ని అడుగుతున్నారని దయ్యబట్టారు. తుగ్లక్ పాలన అనేది పుస్తకాల్లో చదువుకున్నామని కానీ అది ఎలా ఉంటుందో ఈ 4 సంవత్సరాల ఆంధ్ర రాష్ట్ర పాలన నిదర్శనం అని, ఈ పాలనలో మేము ఉండడం మా కర్మ అని, ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని చెప్పి ఈ రాష్ట్ర ప్రజలు పాముతో కాటు వేయించుకున్నారని అన్నారు. మొదటి విడతలో గడపగడపకు వైఎస్ఆర్సిపి అనే కార్యక్రమంలో మీ యొక్క ప్రజాప్రతినిధులు వెళ్తుంటే ప్రజలు అడిగిన సమాధానాలకు బదులువకుండా మీకు ప్రజలు చెంప దెబ్బ చూపిస్తే దాని నుంచి బుద్ధి తెచ్చుకోకుండా, మరలా మరొక్కసారి రెండో విడత ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేలాగా స్టిక్కర్లు బ్యాగులు తో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం మొదలుపెట్టడం ఎంతవరకు రాష్ట్రానికి శ్రేయస్కరమని అన్నారు. ఈరోజు బటన్ నొక్కుతూ ముఖ్యమంత్రి కాలయాపన చేస్తూ రాష్ట్రానికి ఆర్థిక వనరులను సమకూర్చకుండా రైతు బజార్లను, కలెక్టర్ ఆఫీసులను, ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటూ ప్రజలు కు సంక్షేమ పథకాలను ఇవ్వడాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఎంత దారుణం అంటే 2023 ఆర్థిక సంవత్సరం ప్రారంభం రోజుల్లోనే అప్పు తీసుకున్న రాష్ట్రంలో మొదటి స్థానం ఉందని, ప్రజలు ఎంత వ్యతిరేకిస్తున్నా మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రజలు ఓటు రూపంలో వ్యతిరేకిస్తే శ్రీ జగన్ రెడ్డి గారు ఉలికి పలుకు లేకుండా తన కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్ళిపోతున్నారని అన్నారు. ఇంకా ఎవరైనా వైఎస్ఆర్సిపి అభిమానులు ఉంటే ఒక్కసారి ఆలోచించుకోవాలని మరొక్కసారి అవకాశం ఇస్తే ఈసారి మిగిలిన ప్రభుత్వ ఆస్తులతో పాటు మన యొక్క ఆస్తిని కూడా కొత్త చట్టం తీసుకొని వచ్చి అమ్ముకునే అవకాశం ఉందని, ఈ ఆంధ్ర రాష్ట్రానికి భవిష్యత్తులో ఏటువంటి కేసులు లేని నాయకుడు, సొంత కష్టార్జితం ను ప్రజలకు పంచే నాయకుడు అవసరమని ఈనాడు ప్రజలందరూ కూడా అటువంటి లక్షణాలున్న పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రానికి నాయకత్వం వహించాలని కోరుకుంటున్నారని, తప్పకుండా రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించి ఈ రాష్ట్రాన్ని సన్మార్గంలోని నడుపుతామని అప్పటివరకు ఒక సంవత్సరం ఉంది కావున జగన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి హోదా ఎంజాయ్ చేయండి కానీ చెత్త చెత్త కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని దుర్వినియోగం చేయవద్దని చేతులు జోడించి వేడుకుంటున్నామని మాట్లాడారు.

## గుక్కెడు నీటి కష్టాలు తీరడం లేదు, భవిష్యత్తు నమ్మకాలపై ఆర్భాటాలు ఎందుకు : గానిగ బాషా



**ఎమ్మిగనూరు ( జనస్వరం )** : గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయితి పరిధిలో వేసవి ముంచుకొస్తున్న కొద్దీ నీటి కష్టాలు రోజు రోజుకు పెరుగుతుంటే ప్రజలు పడుతున్న నీటి కష్టాలను పరిష్కరించేది మరచిపోయి మా నమ్మకం మా భవిష్యత్తు అంటూ పోస్టర్లు అంటించడం హాస్యాస్పదంగా వుందని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా పేర్కొన్నారు. డిగ్రీలు చేతపట్టుకొని ఉద్యోగాలు లేవనే నమ్మకం నిరుద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడో కల్పించిందని అన్నారు. రెక్కల కష్టాన్ని నమ్ముకొని ఉన్నత చదువులను చదివించిన తల్లిదండ్రులకు అండగా వుండి ప్రశాంతమైన భవిష్యత్తు ఇవ్వలేని పట్టభద్రులు ఎందరో ఇప్పటికి పెద్దల కష్టంపైనే ఆధారపడి జీవిస్తుంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రం ఎవరికి నమ్మకం కలిగిస్తోందో ఎవరి తలరాతలు మార్చివేసి బంగారు భవిష్యత్తు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు. పోస్టర్ల పేరుతో ప్రచార ఆర్భాటాలు చేసే ముందు ఒక్కసారి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేసేలా కృషిచేయాలన్నారు. అప్పుడే నాయకులపై ప్రజలకు నిజమైన నమ్మకం కలిగి రాబోయే ఎన్నికల్లో ప్రజలే మంచి భవిష్యత్తు ఇస్తారన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలను నీటి కష్టాలు పట్టిపిడిస్తుందని చివరికి నీటి విషయంలో కూడా రాజకీయాలు చేయడం దారుణం అన్నారు.

## కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో జన చైతన్య శంఖారావం కార్యక్రమం



**రాజమండ్రి ( జనస్వరం )** : జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ తలపెట్టిన "జన చైతన్య శంఖారావం" కార్యక్రమం మొదటిరోజు అశేష జనవాహిని నడుమ విశేష ఆదరణతో రాజమండ్రి రూరల్ రాయుడుపాకలు గ్రామం నుంచి ప్రారంభించడం జరిగింది. ఈ గ్రామంలో ఎప్పటినుంచో స్తబ్దతగా ఉన్న పిన్నమరెడ్డి రాఘవులు గారు మరియు ఆయన మిత్రబృందం రామారమి 100 మంది పైగా జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై దుర్గేష్ గారి చేతుల మీదగా పార్టీలో చేరారు. ఈ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన పార్టీ యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి ప్రజానీకానికి విన్నవించడం జరిగింది.